వాయిస్ ఆఫ్ ప్రజలు

# వాయిస్ టుడే

TGTEL/25/A2649

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం


Follow

పేజీలు 10

శనివారం, జనవరి 3, 2026

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## మెక్సికోలో భూకంపం



మెక్సికోలో నిన్న ఉదయం భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైనట్లు జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ (జీఎఫ్‌జడ్) తెలిపింది. దక్షిణ మెక్సికోలోని గెరెరో రాష్ట్రంలో ఈ భూకంపం సంభవించగా, భూకంప కేంద్రం భూమికి సుమారు 10 కిలోమీటర్ల (6.21 మైళ్లు) లోతులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. పసిఫిక్ తీరప్రాంతంలోని ప్రముఖ రిసార్ట్ నగరం అకాపుల్కో సమీపంలో ఉన్న గెరెరో రాష్ట్రంలోని శాన్ మార్కోస్ పట్టణం వద్ద భూకంప కేంద్రం ఉన్నట్లు జీఎఫ్‌జడ్ పేర్కొంది. తీవ్ర ప్రకంపనలతో ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొన్ని ప్రాంతాల్లో భారీ భవనాలు కుదుపునకు లోనయ్యాయి. భూకంపం నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది.




## తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు... ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు

హాల్ టిక్కెట్లు ముందే వాట్సాప్ చేస్తే తప్పులు సరిదిద్దే అవకాశముంటుందని వెల్లడి

హాల్ టిక్కెట్‌ను క్షుణ్ణంగా పరిశీలించాలని తల్లిదండ్రులకు సూచన

## లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఎస్సై



లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కొల్లూరు ఎస్సై రమేశ్

కేసులో పేరు తొలగించేందుకు రూ. 30,000 డిమాండ్

రెండో విడతగా రూ. 20,000 తీసుకుంటుండగా అరెస్ట్



## శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు

శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం

# మూసీపై విషప్రచారం

ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబాటు

అసత్య ఆరోపణలపై సీఎం ఘాటు స్పందన

అవినీతి ఆరోపణలను కొట్టిపారేసిన రేవంత్‌రెడ్డి

పేదల పునరావాసమే ప్రధాన లక్ష్యం

మూసీ పునరుజ్జీవంపై సభలో తీవ్ర వాగ్వాదం



**మూసీ నది ప్రక్షాళన అంశంపై శాసనసభలో తీవ్ర రాజకీయ దుమారం చెలరేగింది. ప్రక్షాళన పేరుతో అవినీతి ఆరోపణలు చేస్తున్న బీఆర్‌ఎస్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. అసత్య ప్రచారంతో ప్రజల్లో భయాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. మూసీ కాలుష్యాన్ని మించిన విషం విపక్ష నేతల మాటల్లో ఉందని వ్యాఖ్యానించారు. ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.**

హైదరాబాద్, జనవరి 3: మూసీ నది ప్రక్షాళనను శాశ్వతంగా చేపట్టాలన్న సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతుంటే, విపక్ష బీఆర్‌ఎస్ అసత్య ఆరోపణలతో ప్రజల్లో అపోహలు కలిగిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శాసనసభలో మూసీ పునరుజ్జీవంపై జరిగిన చర్చ సందరరేగా మాట్లాడుతూ, లక్షల కోట్ల కాంట్రాక్టులు, కోట్ల రూపాయల కమీషన్లంటూ ప్రచారం చేయడం దుర్మార్గమని వ్యాఖ్యానించారు. ఇలాంటి మాటల్లోని విషం మూసీ కాలుష్యాన్ని మించిన ప్రమాదకరమని అన్నారు. మూసీ ప్రక్షాళన కావాలా లేదా అన్నది విపక్షం స్పష్టంగా చెప్పాలని సీఎం ప్రశ్నించారు. ప్రక్షాళనకు సహకరించాలంటే సూచనలు ఇవ్వాలని, వ్యతిరేకంగా ఉంటే కారణాలు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పాలనలో మూసీ కోసం ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. అప్పట్లో కాంట్రాక్టులు, కమీషన్లు, పంపులు, లిఫ్టులు, ఫామ్‌హౌస్‌లకే పరిమితమయ్యారని విమర్శించారు. తమను కూడా అదే ద ృష్టితో చూసి ఆరోపణలు చేయడం తగదన్నారు. మూసీ ప్రక్షాళనకు అంతర్జాతీయ స్థాయి నిపుణుల సహకారం తీసుకుంటున్నామని, సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధమైన తర్వాతే ఖర్చుల అంచనాలు వెల్లడిస్తామని సీఎం స్పష్టం చేశారు. ముందే అంచనాలు చెప్పే అలవాటు తమకు లేదని అన్నారు. దుర్వాసనతో నిండిన మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించాలనుకునే వారు ఎవరూ ఉండరని, అక్కడ ఎక్కువగా నిరుపేద కుటుంబాలే ఉంటున్నారని పేర్కొన్నారు. అలాంటి కుటుంబాలకు మెరుగైన నివాసాలు, మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మూసీ కాలుష్యం కారణంగా నల్లగొండ జిల్లా ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని సీఎం గుర్తు చేశారు. పరిశ్రమల వ్యర్థాలు, ఇతర మలినాలు నదిలో కలుస్తుండటమే సమస్యకు కారణమని వివరించారు. ఈ పరిస్థితిని పూర్తిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. గోదావరి నుంచి ఇరవై టీఎంసీల నీటిని తరలించి, అందులో పదిహేను టీఎంసీలను తాగునీటి అవసరాలకు, ఐదు టీఎంసీలను మూసీలో నిరంతరం స్వచ్ఛమైన నీరు ప్రవహించేందుకు వినియోగిస్తామని తెలిపారు. మార్చి చివరి నాటికి అంచనాలు సిద్ధం చేసి పనులకు శ్రీకారం చుడతామని చెప్పారు. చర్చలో పాల్గొన్న

(మిగతా 2వ పేజీలో)



తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు

## చెక్ పెట్టేందుకు కేంద్రం ముందడుగు

13 మందితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు

కృష్ణా-గోదావరి సమస్యలపై సమగ్ర అధ్యయనం

మూడు నెలల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశాలు

ఇరు రాష్ట్రాల నుంచి నలుగురు చొప్పున సభ్యులు

కేంద్ర జలసంఘం చైర్మన్ సారథ్యం

న్యూఢిల్లీ, హైదరాబాద్, జనవరి 2: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య కొనసాగుతున్న జల వివాదాలకు పరిష్కారం చూపేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర?యం తీసుకుంది. ఇరు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నదీజలాలను న్యాయంగా, సమర్థవంతంగా పంచుకునే దిశగా ఆచరణాత్మక మార్గాలను సూచించేందుకు కేంద్ర జలశక్తి శాఖ ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఈ కమిటీ ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, నిర్వహణలో తలెత్తుతున్న సమస్యలను సాంకేతిక కోణంలో సమగ్రంగా పరిశీలించనుంది. రాష్ట్ర విభజన తర్వాత పెండింగ్‌లో ఉన్న వివాదాలు, ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగంపై వస్తున్న అభ్యంతరాలను అధ్యయనం చేసి కేంద్రానికి సూచనలు చేయనుంది. గతేడాది జూలై 16న

(మిగతా 2వ పేజీలో)




## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

సంక్రాంతి లోపే లేదా వెంటనే షెడ్యూల్ ప్రకటనకు కసరత్తు

రాష్ట్ర ఎన్నికల సంఘానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన ప్రభుత్వం

డావోస్, అమెరికా పర్యటనల అనంతరం జిల్లాల పర్యటనకు సీఎం

స్థానిక ఎన్నికలతోనే కేంద్ర నిధుల విడుదలకు మార్గం

హైదరాబాద్: రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ దిశగా ప్రభుత్వం వేగం పెంచింది. ఈ నెలలోనే ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి, ఫిబ్రవరిలో పోలింగ్ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర?యించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. సంక్రాంతికి ముందు లేదా అనంతరం తప్పనిసరిగా షెడ్యూల్ విడుదల చేసి, వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ నెల 11 లేదా 20వ తేదీల్లో షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఫిబ్రవరి రెండో లేదా మూడో వారంలోగా ఎన్నికల ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసింది. ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెలలో విదేశీ పర్యటనకు వెళ్లనున్నారు. స్విట్జర్లాండ్‌లోని

(మిగతా 2వ పేజీలో)

# సభకు దూరంగా బీఆర్ఎస్

స్పీకర్ వైఖరి, సీఎం వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం

శీతాకాల సమావేశాల మొత్తం బహిష్కరణకు నిర్ణయం

గన్‌పార్క్‌లో నిరసన.. నేటి కార్యాచరణపై ఉత్కంఠ



హైదరాబాద్, జనవరి 3: శాసనసభ స్పీకర్ ఏకపక్ష వైఖరి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్రజాస్వామిక ప్రవర్తనకు నిరసనగా శీతాకాల శాసనసభ సమావేశాలను పూర్తిగా బహిష్కరిస్తున్నట్టు బీఆర్‌ఎస్ ప్రకటించింది. శుక్రవారం ప్రశ్నోత్తరాల సమయంలో మూసీ నది పునరుజ్జీవంపై జరిగిన చర్చలో చోటు చేసుకున్న పరిణామాలు ఈ నిర?యానికి దారితీశాయి. ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు వివరణ కోరే అవకాశం ఇవ్వకపోవడాన్ని తీవ్రంగా తప్పుబడుతూ బీఆర్‌ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. వాకౌట్ అనంతరం శాసనసభ లాబీలోని ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ చాంబర్‌లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు సమావేశమయ్యారు. డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు

(మిగతా 2వ పేజీలో)



సభలో ప్రధానిపై వ్యాఖ్యలు..

## స్పీకర్ వైఖరి అభ్యంతరం

ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బండి సంజయ్

ఆ మాటలకు స్పీకర్ నవ్వడం మరింత బాధాకరం

ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్



## క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్

భవనాల బీఆర్ఎస్‌కు ప్రభుత్వం సిద్ధం

న్యాయ అడ్డంకులు తొలగించాక ప్రకటన: మంత్రి శ్రీధర్‌బాబు

మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ...

## తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన బర్సే దేవా

హిడ్మా ఎన్‌కౌంటర్ తర్వాత మావోలకు భారీ ఎదురుదెబ్బ

హిడ్మా, బర్సేలది ఒకే గ్రామం



హైదరాబాద్: ఇప్పటికే అనేక సమస్యలను ఎదుర్కొంటున్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. గత కొన్ని నెలలుగా ఎదుర్కొంటున్న సమస్యలు, ఎన్‌కౌంటర్లు, నేతల ఆరోగ్య సమస్యలు, అంతర్గత గ్రూపు సమస్యలు ఇప్పటికే పార్టీని బలహీనపరిచాయి. ఈ సంక్షోభంలో మరో కీలక మావోయిస్టు నేత బర్సే దేవా ఈ రోజు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో పోలీసుల ఎదుట లొంగిపోయారు. బర్సే దేవా మావోయిస్టు గెరిల్లా లిబరేషన్ ఆర్మీ చీఫ్‌గా పనిచేస్తూ, పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న నేత. ముఖ్యంగా ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కీలక నేత హిడ్మా మరణించిన తర్వా త, పార్టీకి అవసరమైన ఆయుధాలు, వ్యూహాలు, రక్షణ కార్యకలాపాలన్నింటిని బర్సే దేవా చూసుకుంటున్నారని పోలీసులు తెలిపారు. బర్సే దేవా, హిడ్మా

(మిగతా 2వ పేజీలో)

# క్రమబద్ధీకరణకు గ్రీన్ సిగ్నల్

**భవనాల బీఆర్ఎస్‌కు ప్రభుత్వం సిద్ధం**

**న్యాయ అడ్డంకులు తొలగించాక ప్రకటన: మంత్రి శ్రీధర్‌బాబు**

**రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు అనుమతి**



హైదరాబాద్, జనవరి 2: నగరంలో అనుమతుల్లేకుండా నిర్మించిన భవనాల సమస్యకు పరిష్కారంగా భవన క్రమబద్ధీకరణ పథకం (బీఆర్ఎస్)ను ప్రకటించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. జీహెచ్ఎంసీ చట్ట సవరణలపై అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ఈ అంశం ప్రస్తావనకు వచ్చింది. నగరంలో వేలాది కుటుంబాలు భవన క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూస్తున్నాయని ఎంఐఎం శాసనసభా పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ సభ ద ృష్టికి తీసుకువచ్చారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, విద్యుత్తు, తాగునీటి సదుపాయాలు పొందుతూ నిర్మాణ అనుమతులు తీసుకోని భవనాలు హైదరాబాద్‌లో పెద్ద సంఖ్యలో ఉన్నాయని చెప్పారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రకటించేందుకు ముందుకు వస్తోందని తెలిపారు. అయితే ఈ పథకానికి సంబంధించి కొన్ని న్యాయపరమైన చిక్కులు ఉన్నాయని, వాటిని తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి వివరించారు. చట్టపరమైన అడ్డంకులు పూర్తిగా తొలగిన వెంటనే భవన క్రమబద్ధీకరణ పథకాన్ని అధికారికంగా ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. జీహెచ్ఎంసీ విభజన అంశం కూడా సభలో చర్చకు వచ్చింది. కొత్తగా ఏర్పాటు చేయనున్న 300 వార్డులకు తగినంత సిబ్బందిని నియమించాలని అక్బరుద్దీన్ ఒవైసీ, బీజేపీ సభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిబ్బంది నియామకం పూర్తయ్యాకే జీహెచ్ఎంసీ విభజనపై ముందుకు వెళ్తామని మంత్రి స్పష్టం చేశారు. అదే సమయంలో రాష్ట్రంలో మరో రెండు ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మామిడిపల్లిలో అమిటీ విశ్వవిద్యాలయం, భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం దేశ్‌ముఖీ గ్రామంలో సెయింట్ మేరీస్ రిహాబిలిటేషన్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య రంగానికి అనుబంధంగా రిహాబిలిటేషన్ విభాగంలో యూజీ, పీజీ, డాక్టరేట్ కోర్సులు అందించనున్నట్లు వెల్లడించారు. ఈ విశ్వవిద్యాలయాల్లో 25 శాతం సీట్లను ప్రభుత్వం భర్తీ చేస్తుందని చెప్పారు. రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలని పలువురు సభ్యులు సభలో కోరారు. ఇదిలా ఉండగా, సభలో మాట్లాడేందుకు సమయం ఇవ్వడం లేదని బీజేపీ సభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి అసంత ృప్తి వ్యక్తం చేశారు. కొందరికి ఎక్కువ సమయం ఇస్తూ, మిగతావారిని పక్కన పెడుతున్నారని వ్యాఖ్యానించారు. షేర్వాణీలు ధరించిన వారికి ప్రాధాన్యం ఇస్తే తాము కూడా షేర్వాణీలు వేసుకుని వస్తామని ఎద్దేవా చేశారు.


# శంషాబాద్‌లో కమ్ముకున్న పొగమంచు.. విశాఖ సహా 10 విమాన సర్వీసులు రద్దు

**శంషాబాద్ నుంచి వెళ్లాల్సిన విమానాలను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం**

**ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా,**

**కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి విమానాలు రద్దు**

**జాతీయ రహదారులపై దట్టమైన పొగ అలుముకోవడంతో ఢీకొన్న వాహనాలు**



తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతోంది. హైదరాబాద్ నగరంలో దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి వెళ్లాల్సిన 10 విమానాలను రద్దు చేశారు. ప్రతికూల వాతావరణం కారణంగా విశాఖపట్నంతో పాటు ముంబై, బెంగళూరు, కోయంబత్తూరు, కోల్‌కతా, కొచ్చి, వారణాసి, ఇండోర్, పాట్నా, గౌహతి వెళ్లవలసిన విమాన సర్వీసులను రద్దు చేస్తూ డీజీసీఏ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని పలు ప్రాంతాల్లో రెండు మూడు రోజులుగా పొగమంచు కమ్ముకుంటోంది. ఈరోజు హైదరాబాద్–విజయవాడ, హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారులపై కూడా దట్టమైన పొగ మంచు అలుముకోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొగమంచు కారణంగా హైదరాబాద్–బెంగళూరు జాతీయ రహదారిపై పలు వాహనాలు పరస్పరం ఢీకొన్నాయి. శంషాబాద్ నుంచి సుమారు 10 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ స్తంభించింది.



## గండిగూడలో రూ.1200 కోట్ల భూమికి కంచె.. కబ్జాలపై హైడ్రా ఉక్కుపాదం

హైదరాబాద్ : హైదరాబాద్ శివార్లలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడేందుకు అధికారులు రంగంలోకి దిగారు. రంగారెడ్డి జిల్లా, గండిపేట మండలం, గండిగూడ గ్రామంలోని 12.17 ఎకరాల ప్రభుత్వ భూమిని హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) తన అధీనంలోకి తీసుకుంది. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి ధర సుమారు రూ.1200 కోట్లు ఉంటుందని అంచనా. స్థానికుల నుంచి అందిన ఫిర్యాదుల మేరకు శుక్రవారం హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. అక్రమ కబ్జాలు జరుగుతున్నట్లు నిర్ధారించుకున్న తర్వాత, వెంటనే ఆ భూమి చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి అని, హైడ్రా పరిరక్షణలో ఉందని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులను కూడా అక్కడ ఏర్పాటు చేశారు. మిగిలిన ఖాళీ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం కాపాడటమే ఈ చర్యల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. గండిగూడలోని సర్వే నంబర్ 43లో మొత్తం 26 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఒక ఎకరాన్ని విద్యుత్ సబ్‌స్టేషన్‌కు, మరో తొమ్మిది ఎకరాలను చెత్త నిర్వహణ, ప్రాసెసింగ్ కోసం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కి గతంలో కేటాయించారు. మిగిలిన 12 ఎకరాలకు పైగా భూమి క్రమంగా కబ్జాకు గురవుతుండటంతో స్థానికులు హైడ్రా పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్‌లో ఫిర్యాదు చేశారు. భూమి ప్రభుత్వానిదేనని ధ్రువీకరించుకున్న తర్వాత హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్ ఆదేశాలతో ఈ ఆపరేషన్ నిర్వహించారు. భూమిని స్వాధీనం చేసుకునే సమయంలో, ఆ స్థలంలో అప్పటికే ఒక ఆలయం, ఒక మసీదు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ నిర్మాణాలను ఏమాత్రం తాకబోమని, వాటి చుట్టూ ఫెన్సింగ్ వేసి మిగతా ఖాళీ స్థలాన్ని మాత్రమే పరిరక్షిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు. హైదరాబాద్ రీజియన్‌లోని ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు హైడ్రా వర్గాలు తెలిపాయి.

## తల్లిదండ్రులకు వాట్సాప్‌లో హాల్ టిక్కెట్లు... ఇంటర్ బోర్డు కీలక నిర్ణయం

హైదరాబాద్ : తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఇంటర్ విద్యార్థులకు సంబంధించి ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల హాల్ టిక్కెట్లను వారి తల్లిదండ్రులకు వాట్సాప్ ద్వారా పంపనున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుంచి ఇంటర్ పరీక్షలు జరగనున్నాయి. హాల్ టిక్కెట్లను వాట్సాప్ చేయడం ద్వారా వాటిలో ఏవైనా పొరపాట్లు ఉంటే పరీక్షలకు ముందే గుర్తించే అవకాశం ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో, పరీక్షలకు 2 నెలల ముందే తల్లిదం డ్రులకు హాల్ టిక్కెట్లను వాట్సాప్ చేయనున్నట్లు వెల్లడించారు. చాలా మంది తల్లిదండ్రుల వద్ద స్మార్ట్ ఫోన్లు ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు. విద్యార్థుల తల్లిదం డ్రులు హాల్ టికెట్‌లో ముద్రించిన వివరాలను క్షుణ?ంగా పరిశీలించి ఏమైనా తప్పులుంటే సంబంధిత కళాశాల ప్రిన్సిపల్‌కు తెలియజేయాలని ఇంటర్ బోర్డు సూచించింది. అలాగే హాల్ టిక్కెట్ నెంబర్, పరీక్ష కేంద్రం చిరునామా, ఏ రోజు ఏ పరీక్ష జరుగుతుందో తల్లిదండ్రులకు తెలియజెప్పడమే ప్రధాన ఉద్దేశమని పేర్కొంది.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డ ఎస్సై

**లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కొల్లూరు ఎస్సై రమేశ్**

**కేసులో పేరు తొలగించేందుకు రూ. 30,000 డిమాండ్**

**రెండో విడతగా రూ. 20,000 తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా అరెస్ట్**

**కొల్లూరు పోలీస్ స్టేషన్‌లోనే వల పన్ని పట్టుకున్న అధికారులు**

**నిందితుడిని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడి**

హైదరాబాద్ : సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఓ సబ్–ఇన్‌స్పెక్టర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. సంగారెడ్డి జిల్లా కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్న ఎం. రమేశ్, ఓ కేసు నుంచి పేరు తొలగించేందుకు లంచం డిమాండ్ చేసి, శుక్రవారం అరెస్టయ్యాడు. ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం, కొల్లూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసు నుంచి తన పేరును తొలగించాలని ఓ వ్యక్తి ఎస్సై రమేశ్‌ను ఆశ్రయించాడు. ఇందుకుగానూ ఎస్సై రూ. 30,000 లంచం డిమాండ్ చేశాడు. ఒప్పందంలో భాగంగా, 2025 డిసెంబర్ 17న బాధితుడి నుంచి తొలి విడతగా రూ. 5,000 తీసుకున్నాడు. మిగిలిన రూ. 20,000 ఇవ్వాలని ఒత్తిడి చేయడంతో బాధితుడు ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ అధికారులు, పక్కా ప్రణాళికతో రంగంలోకి దిగారు. శుక్రవారం కొల్లూరు పోలీస్ స్టేషన్‌లోని తన ఛాంబర్‌లోనే బాధితుడి నుంచి ఎస్సై రమేశ్ రూ. 20,000 లంచం తీసుకుంటుండగా, అధికారులు వల పన్ని పట్టుకున్నారు. లంచం సొమ్మును అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన ఎస్సై రమేశ్‌ను హైదరాబాద్‌లోని ఏసీబీ కేసుల ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ శాఖల్లో అవినీతిని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఏసీబీ ఈ సందర్భంగా పునరుద్ఘాటించింది. ఏ ప్రభుత్వ ఉద్యోగి అయినా లంచం డిమాండ్ చేస్తే, తమ టోల్ ఫ్రీ నంబర్ 1064కు గానీ, వాట్సాప్ (9440446106) ద్వారా గానీ సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు.

## ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలకు సన్నాహాలు

దావోస్‌లో జనవరి 19 నుంచి 23 వరకు జరిగే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సమావేశాల్లో పాల్గొనడానికి 17 లేదా 18న ఆయన బయలుదేరనున్నట్లు సమాచారం. దావోస్ సమావేశాల అనంతరం అమెరికా పర్యటన కూడా ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ పర్యటన ముగించుకుని ఫిబ్రవరి 1న హైదరాబాద్‌కు తిరిగిరానున్నారు. ఫిబ్రవరి 3న జడ్చర్లలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం జిల్లాల పర్యటనకు వెళ్లే యోచనలో ఉన్నారు. గత రెండేళ్లలో సందర్శించని గ్రామీణ ప్రాంతాలపై ఈసారి ప్రత్యేక ద ృష్టి సారించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు సీఎంవో వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు జిల్లాల టూర్‌కు సంబంధించిన షెడ్యూల్‌పై కసరత్తు కొనసాగుతోంది. స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయితేనే 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యే అవకాశం ఉండటంతో, మున్సిపల్ ఎన్నికలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ప్రస్తుతం దాదాపు రూ.500 కోట్ల మేర కేంద్ర గ్రాంట్లు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర?యించింది. ఇదే సమయంలో జీహెచ్ఎంసీ పాలక మండలి గడువు ఫిబ్రవరి 10తో ముగియనుంది. ఆ తర్వాత గ్రేటర్ హైదరాబాద్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించాలన్న ప్రతిపాదనపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. మూడు కార్పొరేషన్లకు 300 వార్డులను సర్దుబాటు చేసిన అనంతరం ఓటర్ల జాబితాను ప్రకటించి, మే లేదా జూన్‌లో జీహెచ్ఎంసీ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి.

## మూసీపై విషప్రచారం

బీఆర్ఎస్ ఉపనేత హరీశ్‌రావు, మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇళ్లను కూల్చితే సహించబోమని హెచ్చరించారు. ఇప్పటివరకు ఎంతమంది నిర్వాసితులయ్యారో, వారికి ఇచ్చిన పరిహారం ఏమిటో వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ కూడా మూసీ నది ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్రంగా ప్రక్షాళన జరగాలని సూచించారు. నగరంలోని చారిత్రక కట్టడాలు, సాంస్క ృతిక విలువలు కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. మాట్లాడే అవకాశంపై వివాదం తలెత్తడంతో సభలో ఉద్రిక్తత నెలకొంది. హరీశ్‌రావు వ్యాఖ్యల సమయంలో మైక్‌ను నిలిపివేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా కొన్ని వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించినట్టు స్పీకర్ ప్రకటించారు.

## తెలుగు రాష్ట్రాల జల వివాదాలకు చెక్ పెట్టేందుకు కేంద్రం ముందడుగు

కేంద్ర జలశక్తి మంత్రి అధ్యక్షతన జరిగిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశంలో తీసుకున్న నిర?యానికి అనుగుణంగా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. కేంద్ర జలసంఘం చైర్మన్ ఈ కమిటీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. కృష్ణా, గోదావరి నదుల యాజమాన్య బోర్డుల చైర్మన్లు సభ్యులుగా ఉంటారు. జాతీయ నీటి అభివ ృద్ధి సంస్థ చీఫ్ ఇంజనీర్‌కూ కమిటీలో స్థానం కల్పించారు. కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజనీర్ మెంబర్–సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ నుంచి జలవనరుల శాఖకు చెందిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ, సలహాదారు, ఇంజనీర్–ఇన్–చీఫ్, చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఉంటారు. తెలంగాణ నుంచి నీటిపారుదల, జలవనరుల శాఖల సలహాదారు, ప్రిన్సిపల్ సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీ, ఇంజనీర్–ఇన్–చీఫ్ కమిటీలో సభ్యులుగా ఉంటారు. కమిటీ ఏర్పాటైన తేదీ నుంచి మూడు నెలల్లోగా తన నివేదికను కేంద్రానికి సమర్పించాలని జలశక్తి శాఖ ఆదేశించింది. అవసరమైతే ఇతర సాంకేతిక నిపుణులను, సంస్థలను చర్చలకు ఆహ్వానించే అధికారం కూడా కమిటీకి ఇచ్చారు. సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలకు అయ్యే ఖర్చులను సంబంధిత శాఖలే భరించాల్సి ఉంటుంది. రాష్ట్ర విభజన చట్టం, బచావత్ ట్రైబ్యునల్ అవార్డు ప్రకారం నీటి పంపకాలు జరగాలని తెలంగాణ కోరుతుండగా, కొన్ని ప్రాజెక్టులపై ఏపీ ప్రతిపాదనలకు అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య నెలకొన్న విభేదాలకు సమగ్ర పరిష్కారం చూపే దిశగా ఈ కమిటీ కీలక పాత్ర పోషించనుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## సభలో ప్రధానిపై వ్యాఖ్యలు.. స్పీకర్ వైఖరి అభ్యంతరం

**ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలను ఖండించిన బండి సంజయ్**

**ఆ మాటలకు స్పీకర్ నవ్వడం మరింత బాధాకరం**

**ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్**

హైదరాబాద్, జనవరి 2: ప్రధాని నరేంద్ర మోదీపై శాసనసభలో చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా అభ్యంతరకరమని బీజేపీ ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు. ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా, వాటిని సభలో అనుమతించడం, ఆ మాటలకు స్పీకర్ స్పందించిన తీరు మరింత బాధాకరమని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాసనసభ గౌరవాన్ని కాపాడాల్సిన స్పీకర్ నుంచి ఇలాంటి ప్రవర్తన రావడం దురద ృష్టకరమని అన్నారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు భావజాలం ప్రజల మద్దతును కోల్పోయిందని, ఇందుకు బాధ్యతలేని వ్యాఖ్యలే ప్రధాన కారణమని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ప్రజల సమస్యలపై చర్చించాల్సిన సభను వ్యక్తిగత దూషణలకు వేదికగా మార్చడం సరికాదని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో ముందడుగు వేసిందని, అభివ ృద్ధి, భద్రత, అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష‘ పెరిగిందని తెలిపారు. దీనిని తట్టుకోలేకే కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు రాజకీయ విమర్శలకు, వ్యక్తిగత దూషణలకు దిగుతున్నాయని విమర్శించారు. ప్రధానిపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, దేశ ప్రజలకు, గౌరవ ప్రధానికీ స్పష్టమైన క్షమాపణ చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య విలువలు, సభా సంప్రదాయాలు కాపాడే బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోలేదని స్పష్టం చేశారు.

## మావోయిస్టులకు మరో ఎదురు దెబ్బ... తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయిన బర్సే దేవా

ఒకే గ్రామానికి చెందినవారని, దీంతో మావోయిస్టు పార్టీలో ఆయన పాత్ర మరింత కీలకమని విశ్లేషకులు చెబుతున్నారు. పోలీసులకి లొంగిన తర్వాత, బర్సే దేవా దగ్గర మౌంటెన్ ఎల్ఎంజీని స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆయన పర్యవేక్షించిన మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యులు కూడా పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఈ పరిణామంతో, మావోయిస్టు పార్టీకి కీలకంగా నిలిచిన నాయకత్వ వ్యవస్థలో పెద్ద గ్యాప్ ఏర్పడింది. రేపు బర్సే దేవాను మీడియా ముందు ఉంచి, ఆయన లొంగిపోవడంలో వచ్చే ప్రాముఖ్యత, స్వాధీనం చేసిన ఆయుధాల వివరాలు, మిలిటరీ ఆపరేషనల్ కమాండ్ సభ్యుల గురించి డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా వివరించనున్నారు. ఈ సంఘటన తెలంగాణలోని మావోయిస్టు ఉద్యమానికి పెద్ద దెబ్బగా భావిస్తున్నారు. గతంలో, అనేక మంది కీలక నేతలు ఎన్‌కౌంటర్‌లో మరణించడం, ఆరోగ్య సమస్యలు, పార్టీ అంతర్గత విభజనలు వంటి కారణాలతో ఇప్పటికే ఎంతోమంది సరెండర్ అయ్యారు. తాజాగా బర్సే దేవా కూడా పోలీసుల ఎదుట లొంగిపోయిన తరువాత, పార్టీ వ్యూహాలపై తీవ్ర ప్రభావం పడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు. మావోయిస్టు ఉద్యమం ఇప్పటి వరకు చూసుకున్న వ్యూహాలను సరిచూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తోంది.

## సభకు దూరంగా బీఆర్ఎస్

హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సబితా ఇంద్రారెడ్డి సహా ఇతర సభ్యులు ప్రభుత్వ తీరుపై చర్చించి, ప్రస్తుత సమావేశాలు ముగిసే వరకు అసెంబ్లీకి దూరంగా ఉండటమే సరైనదన్న అభిప్రాయానికి వచ్చారు. ఈ పరిణామాలను పార్టీ అధినేత కేసీఆర్‌కు వివరించి, ఆయనతో సంప్రదింపులు జరిపారు. సభా సాంప్రదాయాలకు విరుద్ధంగా స్పీకర్ వ్యవహరిస్తున్నారని, ప్రతిపక్ష సభ్యుల హక్కులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపించింది. ఈ వైఖరికి నిరసనగా ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేలు అసెంబ్లీ ఎదుట గన్‌పార్క్‌కు చేరుకుని అమరవీరుల స్తూపం వద్ద ఆందోళన చేపట్టారు. సుమారు గంటపాటు జరిగిన ఈ నిరసనలో ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని డిమాండ్ చేశారు. మూసీ నది పునరుజ్జీవంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు శ్వేతపత్రం విడుదల చేయాలని, నిర్వాసితుల పరిహారం, ప్రాజెక్టు అంచనాలు, గోదావరి జలాల తరలింపుపై స్పష్టత ఇవ్వాలని కోరారు. ఈ దశలో ముఖ్యమంత్రి గంటకు పైగా మాట్లాడినా, ప్రతిపక్షం అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని బీఆర్ఎస్ ఆరోపించింది. పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తిన సమయంలో హరీశ్‌రావుకు మైక్ కట్ చేయడాన్ని సభ్యులు తీవ్రంగా నిరసించారు. గన్‌పార్క్ వద్ద మాట్లాడిన హరీశ్‌రావు, మూసీ ప్రక్షాళనకు ముందు ముఖ్యమంత్రి తన మాటలను ప్రక్షాళన చేసుకోవాలంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శాసనసభ సాక్షిగా రాజ్యాంగ విలువలు దెబ్బతింటున్నాయని, సభను ఏకపక్షంగా నడుపుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాన్ని మాట్లాడనివ్వకుండా అడ్డుకుంటే శాసనసభ అవసరమేంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొత్తం సమావేశాలను బీఆర్ఎస్ బహిష్కరించడం ఇదే తొలిసారి. శనివారం తెలంగాణ భవన్‌లో జరిగే భేటీలో పార్టీ తదుపరి కార్యాచరణను ప్రకటించనున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. నదీ జలాల్లో తెలంగాణ వాటా, పాలమూరు–రంగారెడ్డి అంశాలపై వివరాలతో ప్రజల్లోకి వెళ్లే దిశగా కార్యాచరణ రూపొందించే అవకాశముందని సమాచారం.






# మేరా లాగిన్... మేరా రూల్ అవగాహన కార్యక్రమం

## సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సీఐ ఆర్. గోవిందరెడ్డి, సబ్ ఇన్స్పెక్టర్ ఉదయభాస్కర్

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 02 : సైబర్ క్రైమ్ అవగాహనలో భాగంగా మరియు ఆరు వారాల పాటు కొనసాగుతున్న ఫ్రాడ్ కా ఫుల్స్టాప్ ప్రచారం ద ృష్ట్యా, ఈ వారం థీమ్‌పై మేరాలాగిన్ మేరారూల్" అనే సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం మేడిపల్లి,పి.ఎస్ రాచకొండ కమిషనరెట్ పరిధిలోని చెంగిచెర్ల బస్‌డిపోట్‌లో నిర్వహించబడింది, దీనికి సుమారు (120 మంది సభ్యులు) హాజరయ్యారు. ఈ అవగాహన సదస్సులో మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ ఆర్.గోవింద రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యంత అవసరమని పోలీస్ శాఖ పేర్కొంది. ముఖ్యంగా గుర్తింపు దొంగతనం, సోషల్ మీడియా మోసాలు, OTP మోసాలు, KYC అప్‌డేట్ పేరుతో జరిగే మోసాలు, నకిలీ కస్టమర్ కేర్ కాల్స్ ద్వారా జరిగే మోసాలు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు.

**గుర్తింపు దొంగతనం ఐడెంటిటీ తెఫ్ట్ :**

ఆధార్, పాన్, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్స్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేసి మోసాలకు పాల్పడుతున్నారు. అందువల్ల వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోరాదని సూచించారు.

**సోషల్ మీడియా మోసాలు :**

ఫేక్ అకౌంట్లు, లింకులు, లాటరీలు, నకిలీ ఉద్యోగాలు, పరిచయాల పేరుతో డబ్బులు అడగడం వంటి మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. తెలియని లింకులపై క్లిక్ చేయకుండా, అనుమానాస్పద సందేశాలను నిర్లక్ష్యం చేయాలని సూచించారు.

**ఓటీపీ మోసాలు:**

బ్యాంక్ లేదా ఇతర సంస్థల పేరుతో OTP అడిగి ఖాతాలను ఖాళీ చేస్తున్నారని హెచ్చరించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ OTPని ఇతరులకు చెప్పరాదని స్పష్టం చేశారు.

**KYC అప్‌డేట్ పేరుతో జరిగే మోసాలు:**

మీ KYC గడువు ముగిసిందని చెప్పి లింకులు పంపి వ్యక్తిగత వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. బ్యాంకులు లేదా ప్రభుత్వ సంస్థలు ఫోన్ ద్వారా లేదా లింకుల ద్వారా KYC వివరాలు అడగవని ప్రజలు గుర్తుంచుకోవాలని సూచించారు.

**నకిలీ కస్టమర్ కేర్ కాల్స్:**

టోల్ ఫ్రీ నంబర్ల పేరుతో కాల్స్ చేసి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి డబ్బులు దోచుకుంటున్నారని తెలిపారు. అధికారిక వెబ్‌సైట్లలో ఉన్న నంబర్లను మాత్రమే సంప్రదించాలని సూచించారు. ఈ రకమైన సైబర్ నేరాల నుంచి రక్షించుకోవడానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, మెసేజులు, లింకులను వెంటనే నివారించాలని పోలీసులు సూచించారు. ఏవైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే

**సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ :1930**

లేదా అధికారిక వెబ్‌సైట్ : cybercrime.gov.in ద్వారా ఫిర్యాదు చేయాలని కోరారు. సైబర్ నేరాలపై ప్రజల సహకారంతోనే సమర్థవంతంగా నియంత్రణ సాధ్యమని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండి ఇతరులను కూడా అప్రమత్తం చేయాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ అవగాహన సదస్సులో ఆర్.గోవింద రెడ్డి ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఉదయ్ భాస్కర్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సైబర్ వారియర్ మరియు బిసి సిబ్బంది సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.




## మేడిపల్లిలో విశ్వకర్మ స్వర్ణకార సంగం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

వాయిస్ టుడే న్యూస్, జనవరి 02 మేడిపల్లి : శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో మేడిపల్లి మండలం విశ్వకర్మ స్వర్ణకార సంఘం వారి యొక్క నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోడుప్పల్ సర్కిల్ పిర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి పాల్గొని నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు, వేములవాడ మదన్మోహన్ చారి,యువ నాయకుడు రాళ్ళబండి.విష్ణుచారి అన్నోజీ.కృష్ణమాచారి, వీరాంజనేయ స్వామి టెంపుల్ చైర్మన్.కావడపు.రాంరెడ్డి సింఘం.లక్షమన్.డైరెక్టర్ కె శ్రీను నాయక్, స్వర్ణ కారా సంఘం విశ్వకర్మలు పాల్గొన్నారు.



## మల్లన్నకు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

### శుభాకాంక్షలు తెలిపిన పిఎంసి మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, టిఆర్ఎస్ నాయకులు

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 02 : 2026 నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి మేడ్చల్ శాసన సభ్యులు చామాకూర మల్లారెడ్డి నివాసంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, బుల్లెట్ శంకర్, పాశం నరేందర్ రెడ్డి, కిరణ్ నాయక్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## చిలుముల జగదీశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు - తుంగతుర్తి రవి

మేడిపల్లి, వాయిస్ టుడే న్యూస్, జనవరి 02 : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కో- ఆప్షన్ సభ్యులు చిలుముల జగదీశ్వర్ రెడ్డి జన్మదిన సందర్భంగా వారి నివాసం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, ఆర్ వి ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి, ఘట్కేసర్ మాజీ అధ్యక్షులు కర్రె రాజేష్, అజయ్ రెడ్డి, ప్రభాకర్, వెంకటేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేడికొండ కుమార్



కూకట్ పల్లి: జనవరి 2(వాయిస్ టుడే): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం రాష్ట్ర సచి వాలయంలో మేడికొండ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మేడికొండ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి క ృషి చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏలాంటి పరిస్థితుల్లో ఉన్న పార్టీని విడలేదని, పార్టీ ఎదుగుదలకు అహర్నిశలు క ృషి చేస్తూ, కార్యకర్తలు అందరిని ఏకతాటిపై తీసుకోని వచ్చి పార్టీ చేస్తున్న అభివ ృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని అన్నారు.



## హూమ్ గార్డ్‌కు సైబరాబాద్ సీపీ ఆత్మీయ పరామర్శ

శేరిలింగంపల్లి, జనవరి 2(వాయిస్ టుడే): ట్రాఫిక్ విధుల్లో గాయపడ్డ మదాపూర్ ట్రాఫిక్ పీఎస్ కు చెందిన హెూమ్ గార్డ్ ఎండీ నయీముద్దీన్ ను శుక్రవారం మెడికవర్ ఆసుపత్రి (హైటెక్ సిటీ) లో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ డాక్టర్ యం. రమేష్, ఐపీఎస్, పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్య సేవకు అయ్యే ఖర్చు బాధ్యత పోలీస్ డిపార్ట్ మెంట్ తీసుకుంటుందని వారి కుటుంబసభ్యులకు భరోసానిచ్చారు. సీపీ వెంట మాదాపూర్ డీసీపీ రితిరాజ్, ఐపీఎస్, మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ఏడీసీపీ ఉదయ్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఏడీసీపీ హనుమంతరావు, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, మాదాపూర్ ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్ ఎ. శ్రీధర్ కుమార్, సిబ్బంది ఉన్నారు. గత నెల డిసెంబర్ 30 వ తేదీన ఉదయం పర్వత్ నగర్, జైహింద్ ఎన్‌క్లేవ్ వద్ద విధులు నిర్వర్తిస్తున్న సమయంలో నయీముద్దీన్ ని కార్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో హెూంగార్డ్ కుడి కాలు విరిగింది. కేసు నమోదు చేసుకున్నా పోలీసులు, కారు నడుపుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు.

## రక్తదానానికి యువత ముందుకు రావాలి - బండారు దత్తాత్రేయ



సికింద్రాబాద్ (వాయిస్ టుడే): అత్యవసర పరిస్థితుల్లో రక్తం దానం చేసి ప్రాణాలు కాపాడేందుకు యువత ముందుకు రావాలనీ, రక్తదాతలే నిజమైన ప్రాణదాతలు అని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఈ మేరకు బిజేపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామ్మందర్రావు సతీమణి సావిత్రిబాయి 62వ జయంతిని పురస్కరించుకుని నారపరాజు సావిత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తార్నాక వెలేఁరే అసోసియేషన్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిభిరానికి దత్తాత్రేయ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో గాయపడ్డ వారికి సకాలంలో రక్తం లభించక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారనీ ఆవేధన వ్యక్తం చేశారు. యువత రక్తదానం చేసేలా ప్రజల్లో రక్తదానంపై ఉన్న అపోహాలను తొలగించాల్సిన బాధ్యత వైద్యులపై ఉందన్నారు.

దాదాపు 100 మందికి పైగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు నాయకులు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీకచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ ఎం. శ్రీలతశోభన్రెడ్డి, బిజేపి నాయకురాలు మాధవీలత, తార్నాక వెలేఁరే అసోసియేషన్ ప్రసిడెంట్ డా.పి. మోహన్రావు, సెక్రటరీ రామ్మోహన్రెడ్డి, నరసింహ్మారెడ్డి, భుజంగరావు, ఫౌండేషన్ చైర్మెన్ నారపరావు అవనీష్, సెక్రటరీ ఆముక్త, బిజేపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థత గురైన వారిని మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శి

కుత్బుల్లాపూర్ జనవరి 2(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రావుల శేషగిరి గాజులరామారం డివిజన్ పరిధిలో భవాని నగర్ వాస్తవ్యులు ఫుడ్ పాయిజన్ తో అస్వస్థత గురైన సందర్భంగా వారిని మల్లారెడ్డి హాస్పిటల్ లో మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ పరామర్శించడం జరిగింది. వారితోపాటు జిల్లా అధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి ఎం .ఎస్ వాసు ,రావుల ప ృథ్వి భరత్ కుమార్ తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాహితమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

## తెలంగాణ సుభిక్షంగా నిలవాలి : మిద్దెల జితేందర్



హైదరాబాద్, వాయిస్ టుడే న్యూస్: ప్రజాహితమే కేంద్రబిందువుగా కాంగ్రెస్ పాలన సాగుతూ తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, అభివ ృద్ధి పథంలో ముందుకు సాగాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆకాంక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌కు ఆయన హ ృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్నో త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు ప్రజాపాలన దిశగా ముందడుగు వేస్తోందని మిద్దెల జితేందర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన పార్టీగా గుర్తింపు పొందిందన్నారు. అలాంటి పార్టీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సమానత్వం, సామాజిక న్యాయం, అభివ ృద్ధితో ముందుకు సాగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన, సామాజిక న్యాయం అమలవ్వాలని కాంగ్రెస్ సేవాదళ్ ఆకాంక్షిస్తోందని తెలిపారు. రైతుల సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, పేదల సంక్షేమం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ పాలన కొనసాగాలని కోరారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా నిర?యాలు తీసుకుంటూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పీసీసీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పార్టీని కింది స్థాయి కార్యకర్త నుంచి పై స్థాయి నాయకత్వం వరకు ఐక్యంగా నడిపిస్తూ, కాంగ్రెస్ పార్టీని మరింత ప్రజల్లోకి తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, ప్రభుత్వానికి మార్గనిర్దేశం చేసే నిర్మాణాత్మక రాజకీయాలు ఆయన నాయకత్వంలో మరింత బలపడతాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం రాజకీయ స్థిరత్వం, ఆర్థిక ప్రగతి, శాంతి భద్రతలతో ముందుకు సాగాలంటే ప్రజాహితమే కేంద్రబిందువుగా పాలన జరగాలని మిద్దెల జితేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలై, ప్రజల ఆకాంక్షలు నెరవేరే రోజులు రావాలని ఆకాంక్షించారు. చివరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు మరోసారి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివ ృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయానికి నిలయంగా మారాలని ఆయన తెలిపారు.

# చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన కఠిన చర్యలు: సైబరాబాద్ పోలీస్

శేరిలింగంపల్లి, జనవరి 2 (వాయిస్ టుడే): నైలాన్ "చైనీస్" మాంజా, గాజు లేదా లోహంతో కోటింగ్ చేసిన పదునైన దారాల వినియోగం వల్ల రాష్ట్రంలోని ఇటీవల వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆకాశంలో ఎగిరే గాలిపటం ఆనంద హేతువైతే, అదే రోడ్డుపై పడే మాంజా దారం మ ృత్యవకు కారణం అవుతోంది. ఇది శోఛనీయం. మనుషులు, జంతువులు, పక్షుల ప్రాణాలకు ముప్పుగా పరిణమిస్తోంది. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్, చందానగర్ ప్రధాన రహదారి, మాదాపూర్, హైటెక్ సిటీ, కూకట్‌పల్లి, గచ్చిబౌలి వంటి ప్రాంతాల్లో ఇటీవలి కాలం లో ద్విచక్ర వాహనదారుల మెడలకు చైనీస్ మాంజా చిక్కి తీవ్ర గాయాలపాలైన ఘటనలు కలకలం రేపాయి. బాలానగర్ రహదారిపై ట్రాఫిక్ మధ్యలో ద్విచక్ర వాహనదారుడి మెడకు దారం తగలడం వలన మెడకు తీవ్ర గాయమయ్యింది. అపార్ట్ మెంట్లు, మేడలపై నుంచి గాలిపటాలు ఎగురవేయడం కారణంగా మాంజా చెట్ల కొమ్మలకు, విద్యుత్ తీగలకు చిక్కి రోడ్డుపై వేలాడటం కారణం గా ప్రమాదాలకు దారి తీస్తోంది. చైనీస్ మాంజా నైలాన్, సింథటిక్ ఫైబర్‌తో తయారవడంతో పాటు గాజుపొడి, లోహచూర?ం పూత ఉండటంతో అత్యంత పదునుగా, ప్రమాదకరంగా మారుతోంది. ఈ మాంజా ఒక్కసారిగా వేగంగా మెడకు చుట్టుకుంటే తీవ్ర రక్తస్రావం జరిగి ప్రాణాపాయం ఏర్పడే ప్రమాదం ఉంది.



## మూగజీవాలకూ ముప్పే..

మానవులకే కాదు, పక్షులు, ఇతర మూగజీవలకూ ఈ మాంజా వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయి. పిచ్చుకలు, కాకులు, గద్దలు, రెక్కలకు దారాలు చిక్కి ఎగరలేక మ ృతి చెందుతున్న ఘటనలు నమోదవుతున్నాయి. వీధి కుక్కలు, పశువుల కాళ్లకు దారాలు చుట్టుకుని గాయాలవుతున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజల భద్రత ద ృష్ట్యా మాంజా అమ్మినా, వినియోగించినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సైరాబాద్ పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. సైబరాబాద్ లో ఈ సంవత్సరం చైనీస్ మాంజా విక్రయదారులపై 53 కేసులు నమోదయ్యాయి.

## సైబరాబాద్ పోలీసుల సూచనలు..

చైనీస్ మాంజా, నైలాన్, గాజు లేదా మెటల్ కోటింగ్ ఉన్న చైనీస్ మాంజాను అమ్మవద్దు, కొనవద్దు.

కాటన్ దారాలనే ఉపయోగించాలి.

చైనీస్ మాంజా విక్రయం, నిల్వ, రవాణా చట్టవిరుద్ధమని గుర్తుంచుకోవాలి.

ఇంటి పైకప్పులు, టెర్రస్ ల పై గాలిపటాలు ఎగరవేసేటప్పుడు అదనపు జాగ్రత్తలు తప్పనిసరి. గోడ అంచులు లేని మిద్దె పై నుంచి కింద పడే ప్రమాదాలు పొంచి ఉన్నాయి.

పిల్లలు గాలిపటాలు ఎగరవేసే సమయంలో ప్రమాదాలు జరగకుండా తల్లిదండ్రులు లేదా పెద్దలు తప్పనిసరిగా పర్యవేక్షించాలి.

రోడ్లు, ప్రధాన రహదారులు, ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయకూడదు.

విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్లు, సెల్ టవర్ల సమీపంలో గాలిపటాలు ఎగరవేయడం ప్రమాదకరం.

విస్త ృతమైన బహిరంగ ప్రదేశాలు, మైదానాలను మాత్రమే గాలిపటాలు ఎగురవేయడానికి అనువైనవి.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. తద్వారా ప్రమాదలను కొంతవరకు నివారించవచ్చు.

రోడ్డుపై వేలాడుతున్న గాలిపటాల దారాలు కనిపిస్తే వెంటనే జీహెచ్ఎమ్ సీ అధికారులకు సమాచారం ఇవ్వాలి.

తెగిపోయిన గాలిపటాల దారాలను రోడ్లు, చెట్లపై కనిపిస్తే సురక్షితంగా సేకరించి జాగ్రత్తగా డిస్పోజ్ చేయాలి.

చెట్లపై లేదా విద్యుత్ తీగలపై చిక్కుకున్న దారాలను స్వయంగా తొలగించే ప్రయత్నం చేయకూడదు.

వాహనదారులు గాలిపటాల సీజన్‌లో మితవేగంతో ప్రయాణించాలి.

చిన్న పిల్లలను రోడ్లపై లేదా జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో గాలిపటాలు ఎగరవేయడానికి అనుమతించకూడదు.

చైనీస్ మాంజా విక్రయిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.

చట్టవిరుద్ధంగా చైనీస్ మాంజా వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని గుర్తుంచుకోవాలి.



## నర్సారెడ్డి భూపతి రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు

కుత్బుల్లాపూర్ జనవరి 2(వాయిస్ టుడే): మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గంలోని వివిధ డివిజన్లో అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వారి అభిమానులు. ఈ సందఠరేగా మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం మరెన్నో ప్రజలకు ఉపయోగదాయకమైన సంక్షేమ కార్యక్రమాలు, విద్యారంగంలో సాంకేతికత, ఉద్యోగాలలో మరిన్ని అవకాశాలు, పట్టణాభివ ృద్ధిని వేగవంతం చేయటం, ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగాన్ని అందిపుచ్చుకోవడంలో ముందుకు సాగుతూ రాష్ట్రాన్ని అభివ ృద్ధి పథంలో నడపబోతుందని దీనికి అందరి సహాయ సహకారాలు ఉండాలని మనసూర్తిగా కోరుకుంటూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి. కుత్బుల్లాపూర్ యువ నాయకులు నర్సారెడ్డి తేజ రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, సీనియర్ నాయకులు శ్యామ్ గౌడ్, శివ గౌడ్, జక్కుల మల్లేష్, కాల్వ గణేష్, బొట్ల విజయ్ కుమార్, సమీర్ ఖాన్, భరత్ గౌడ్, విజయ్ గౌడ్, మహేష్ ముదిరాజ్, జలీల్ ఖాన్, రాధాక ృష?, మేడ్చల్ జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, సాయి, అరుణ్ రెడ్డి, పూర?చందర్ రావు, ఉపేందర్ రెడ్డి, అంజి ముదిరాజ్, గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, కావాలి నవీన్, రాజశేఖర్ రెడ్డి, శ్రీను గౌడ్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.



## ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వర్య విశ్వవిద్యాలయం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

కుత్బుల్లాపూర్ జనవరి2( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ 2026 ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం షాపూర్ నగర్ శాఖ సభ్యులు జ్యోతి సిస్టర్, మంజు, మాధవి, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## టీపీసీసీ అధ్యక్షులు, మహేష్ కుమార్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి భూపతిరెడ్డి

కుత్బుల్లాపూర్ జనవరి 2(వాయిస్ టుడే): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంజనేయ వర్మ, ఓబీసీ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్ పాల్గొన్నారు.



## కొలన్ హన్మంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

కుత్బుల్లాపూర్ జనవరి 2( వాయిస్ టుడే): నూతన సంవత్సర సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళ నాయకురాళ్లు, ఐ ఎన్ టి యు సి నాయకులు, మైనారిటీ నాయకులు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతు నియోజకవర్గ ప్రజలు నూతనోత్సాహంతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలకాలని, ఆశలు ఆశయాలూ తీర్చే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మనసూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. నియోజకవర్గ ప్రజలు, అందరికి నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు.



## కూన శ్రీశైలం గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దుండిగల్ మున్సిపల్ మరియు కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు

కుదులాపూర్ జనవరి 2( వాయిస్ టుడే): ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బెంగుళూరు శ్రీనివాసరెడ్డి, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షుడు కందాడి సుదర్శన్ రెడ్డి , కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్ము దేవేందర్, కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్ గౌడ్, కొంపల్లి మాజీ ఉపసర్పంచ్ గోపాల్ రెడ్డి, దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, యాదిరెడ్డి, ముత్యం రెడ్డి, బండి శ్యామ్ గౌడ్, మల్లేష్ యాదవ్, పూర?చందర్, అంజి ముదిరాజ్, అశోక్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కావలి నవీన్, బండి శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ రెడ్డి, బాబీ గౌడ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



**ఆంగ్ల నూతన సంవత్సరం సందఠరేగా సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈసందఠరేగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ద ృశ్యం.**

– యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో..
(వాయిస్ టుడే ప్రతినిధి):-

## ఎంపీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అతహర్




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ) :- కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అతహర్ భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి నూతన సంవత్సరం సందర్భంగా వారి చిత్ర పటాన్ని బహుకరించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా అతహర్ వారితో మాట్లాడుతూ కొత్త సంవత్సరం లో ప్రజా సమస్యలపై పార్లమెంట్ లో మరింత బలంగా కొట్లాడి నియోజకవర్గం అభివ ృద్ధి కొరకు నిధులు తేవాలాని కోరడం జరిగిందని అతహర్ అన్నారు. అదేవిధంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆయురారోగ్యలతో నిండు నూరేళ్లు జీవించాలని ప్రజలకు ఇదే విధంగా సేవ చేయాలని కోరారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నిధులు మంజూరు చేసిన ఎంపీకి ధన్యవాదాలు

**– జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కనకుంట్ల బాబు రావ్**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో.. (వాయిస్ టుడే ప్రతినిధి ):- భువనగిరి మండలం బోల్లేపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరమ్మతులు కోసం 15 పదిహేను లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కనుకుంట్ల బాబురావు, బోనగిరి మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ గౌడ్ నల్గొండ ప్రభాకర్, కాశీ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు రహమాత్ నగర్ మాజీ కార్పొరేటర్ ఎమ్. ఏ. షఫీ

జూబ్లీహిల్స్ 2 జనవరి (వాయిస్ టుడే): రహేమత్ నగర్ శ్రీరామ్ నగర్ లో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో శుక్రవారం రోజున సమావేశం ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ షఫీ.. వారు మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి డిల్లీమిటేషన్ (పునర్విభజన) ఉత్తర్వులు జారీ చేసిన విషయంపై నాయకులతో చర్చించి బి ఆర్ ఎస్ పార్టీ ను బలపర్చాలని ,మాజీ సీఎం కేసీఆర్ ను మళ్ళీ సీఎం చేయడమే లక్ష్యంమని, ధ్యేయంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలనీ పిలుపినిచ్చారు. రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికలకు సిద్ధమావ్వాలని పార్టీ శ్రేణులను కోరారు.

## జనసేన నాయకులు, వీర మహిళల సమక్షం లో నూతన సంవత్సర వేడుకలు

కూకట్ పల్లి: జనవరి 2(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీలో శుక్రవారం సాయంత్రం నూతన సంవత్సరం సందఠరేగా కాలనీ 5వ ఫేస్ కూకట్ పల్లి జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ జనశ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి జనసైనికులకు,వీర మహిళలకు , దేశ మరియు ఇరురాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీని నియోజకవర్గం తో పాటు తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం అయ్యేలా క ృషి చేయాలని నాయకులని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, కలిగినీడీ ప్రసాద్, పులగం సుబ్బు, బండ్రెడ్డి గోపి, గుణశేఖర్, కొల్లా రవీంద్ర, నవీన్, మారుతి, జైరాం, సిద్దు మరియు వీరమహిళలు వెంకట్ లక్ష్మి,అనిత గాలి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.







# హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా దుశ్యంతలను గెలిపించండి

## అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి

హైదరాబాద్,జనవరి 02: తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న వనం దుశ్యంతలను గెలిపించాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి పిలుపునిచ్చారు. అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు, అడ్వొకేట్ వనం దుశ్యంతల అధ్యక్షతన శుక్రవారం నారాయణగూడలోని పద్మశాలి భవన్లో మహిళా ప్రతినిధుల సమావేశం జరిగింది. ఈ సందరరేగా పద్మశాలి మహిళా సంఘం నూతన సంవత్సర క్యాలండర్ను ఆయన ఆవిష్కరించారు. పద్మశాలి మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, మహిళల అభివ ృద్ధి, సంక్షేమానికి పద్మశాలి సంఘం అండగా ఉంటుందని ఆయన తెలిపారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీ చేస్తున్న తనకు మద్దతు తెలపాలని వనం దుశ్యంతల పద్మశాలీలకు విజ్ఞప్తి చేశారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన వందేమాతర గీతాన్ని కార్యక్రమంలో భక్తిశ్రద్ధలతో అందరూ ఆలపించి దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో గుండు ప్రభాకర్, కొక్కుల దేవేందర్, రాంచంద్రం, పుట్టపాండు రంగయ్య, అవ్వారి బాస్కర్, బాసాని పద్మ, విశ్వరేఖ, బండారి లక్ష్మీ, రూపా సదాశివ్, పోరండ్ల శారధ, క ృష? సంతోషి, కీర్తనబీ శోభ, అరుణ, స్రవంతి, వర?లీల, తిరుమల, మాధవి, సుజాత, అశ్వత, విమల, వాణి, గీత, వెంకట్, విధ్య, సంతోషి, అనిత, పద్మ, నీరజ, విజయలక్ష్మీ, వీణా, సుకన శశికల, అరుణ, రేఖ, స్వరూపా, ప్రేమ, అమ ృతం కళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



## న్యూ లక్ష్మీపురం వార్డు సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఘన సన్మానం

ముదిగొండ, డిసెంబర్ 2 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో వార్డు సభ్యులుగా గెలుపొందిన విజేతలను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. తెలుగుదేశం, బీఎస్పీ మరియు కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన అభ్యర్థులుగా బరిలోకి దిగి విజయం సాధించిన 2వ వార్డు సభ్యురాలు పఠాన్ రేష్మ, 4వ వార్డు సభ్యురాలు బట్టు లక్ష్మీ, 8వ వార్డు సభ్యుడు పల్లెపొంగు రాజశేఖర్లను ఈ సందరరేగా ప్రత్యేకంగా అభినందించారు.గ్రామ కాంగ్రెస్ నాయకులు విజేతలకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి తమ సంతోషాన్ని పంచుకున్నారు. వార్డు సభ్యులుగా ఎన్నికైన వీరు గ్రామాభివ ృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని పార్టీ నాయకులు కోరారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు రాజకీయాలకు అతీతంగా వార్డుల అభివృద్ధికి క ృషి చేస్తూ, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సామాజిక సేవా శిఖరం 'హరేందర్ సింగ్'

### దుప్పట్ల పంపిణీ అభినందనీయం

### ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్



మిర్యాలగూడ జనవరి 2 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది, హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ మాజీ ఈసీ మెంబర్ హరేందర్ సింగ్ సామాజిక సేవా శిఖరం అని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివరి?ంచారు. ఆయన నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. నూతన సంవత్సరం సందరరేగా హరేందర్ సింగ్ ఆర్థిక సహకారంతో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణంలో 80 కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హమీద్ షేక్ మాట్లాడారు. ఎముకలు కొరికే చలికాలంలో పలు కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేసేందుకు ముందుకొచ్చిన దాత హరేందర్ సింగ్ని ఆయన అభినందించారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ముందుకు రావాలని హమీద్ షేక్ పిలుపునిచ్చారు.



## రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో క్రీడా సంబరాలు

### - నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం..

నాగార్జునసాగర్, జనవరి 2 (వాయిస్ టుడే ప్రతినిధి) : నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నాగార్జునసాగర్ నియోజకవర్గంలో క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని నింపేలా నియోజకవర్గస్థాయి క్రికెట్ టోర్నమెంట్ను వి ఆర్ ఎస్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని పైలాన్ కాలనీ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్కు మాజీ జడ్పిటిసి కర్నాటి లింగారెడ్డి, హలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, వైన్స్ రాజా ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరై టోర్నమెంట్ను ప్రారంభించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి టోర్నమెంట్లు దోహదపడతాయని పేర్కొన్నారు. కుందూరు రఘువీర్ రెడ్డి ప్రజాసేవా ద ృక్పథాన్ని గుర్తుచేస్తూ, ఆయన జన్మదినోత్సవాన్ని క్రీడా కార్యక్రమాలతో జరుపుకోవడం ఆనందకరమని తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి జట్లు పాల్గొననున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. టోర్నమెంట్ అంతటా క్రీడాస్ఫూర్తి, స్నేహభావం, ఐక్యత ఉట్టిపడేలా కార్యక్రమాలు కొనసాగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈర్ల రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఈర్ల రాంబాబు, రామకృష్ణారెడ్డి, మద్దూకూరి రాంబాబు, ఓబీసీ నాయకులు జంగయ్యతో పాటు పలువురు , యువ నాయకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## రామకృష్ణాపూర్ బీఎస్పీ పట్టణ అధ్యక్షుడిగా బొల్లి నరేష్ ఎన్నిక

రామకృష్ణాపూర్, జనవరి 2 (క్రైమ్ మిర్రర్) బహుజన్ సమాజ్ పార్టీ రామకృష్ణాపూర్ పట్టణ నూతన అధ్యక్షుడిగా బొల్లి నరేష్ ఎన్నికయ్యారు. జిల్లా ఇన్చార్జి నాగుల కిరణ్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నరేష్ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఎస్పీ పార్టీ జోనల్ కో-ఆర్డినేటర్ కాదాసి రవీందర్, జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్, దాగం శ్రీనివాస్ హాజరై నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం బొల్లి నరేష్ మాట్లాడుతూ బీఎస్పీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ చేరవేస్తానని హామీ ఇచ్చారు.రామక ృష్ణాపూర్ పట్టణంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా క ృషి చేస్తానని తెలిపారు.సామాజిక న్యాయం ,ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మతిన్ ఖాన్, మందమర్రి మండల అధ్యక్షుడు గాజుల శంకర్, తిరుపతి, గోపి పాల్గొన్నారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### చిన్న పిల్లలతో ఎవరైనా వెట్టిచాకిరి చేయిస్తే క్రిమినల్ కేసులు నమోదు.

### బాల కార్మికులు కనిపిస్తే 1098, డయల్ 100కు సమాచారం అందించండి.

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) జనవరి 2 : జనవరి 1 నుండి 31వ తారీఖు వరకు వరకు నిర్వహించే ఆపరేషన్ స్మైల్-XIIలో భాగంగా పోలీస్ అధికారులు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్,చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో ఈ రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు.ఎస్పీ కార్యాలయంలోని కానారేన్స్ హాల్ నందు ఈ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లాలోని ఐదు సబ్ డివిజన్లయిన కొత్తగూడెం, పాల్వంచ, భద్రాచలం, ఇల్లందు, మణుగూరులో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సమన్వయంతో విధులు నిర్వర్తించి,జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడం కోసం క ృషి జరుగుతుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.ఆపరేషన్ -స్మైల్ XIIకి సంబందించిన వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశ నిర్వహణతో పాటు,వివిధ విభాగాల అధికారులతో కలిసి ఆపరేషన్ స్మైల్-XI, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందరరేగా ఎస్పీ మాట్లాడుతూ..అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి ఆపరేషన్ స్మైల్ - XII కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, 18సంవత్సరాల లోపు తప్పిపోయిన,కిరాణం షాపులు, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న బాల కార్మికులను వదిలివేయబడిన పిల్లలను,రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి,వారికి అప్పగించడం లేదా చైల్డ్ కేర్ హోమ్ కు పంపించడం జరుగుతుందన్నారు.చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాటన వెట్టి చాకిరీ చేయించిన వారిపై నూతన చట్టాలను అనుసరించి క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు. బాలల హక్కుల సంరక్షణ ద్వారానే సంపూర? మానవ అభివ ృద్ధి సాధ్యమవుతుందని,ఆ దిశగా అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళిక రుపొందించుకోని, బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేలా చర్యలు చేపట్టాలని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికుల కనిపిస్తే 1098,డయల్ 100కు లేదా పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి ముఖాల్లో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని భాధ్యతగా నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, బి డబ్ల్యు ఓ స్వర?లత లెనినా, సిడబ్ల్యుసి సభ్యులు అంబేద్కర్,సాదిక్ పాషా,అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ షరూద్దీన్,డీసీపీవో హరి కుమారి,చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సందీప్,అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ మాధవ రావు, కే ఎస్ సి ఎఫ్ కో-ఆర్డినేటర్ రాజేష్,కమిటీ మెంబెర్స్ షీ టీం ఎస్సై రమాదేవి,ఎస్సైలు విజయ, రాజేష్, సమ్మిరెడ్డి, రాఘవయ్య, లక్ష్మణ్,జిల్లా పరిధిలో ఏర్పాటు చేయబడిన ఆపరేషన్ స్మైల్-XII ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టుకు విచ్చేయుచున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్

### ఆహ్వానం పలుకుతున్న డా. కొండ దేవయ్య




కూకట్పల్లి, జనవరి 2(వాయిస్ టుడే): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి దేవస్థానానికి విచ్చేయుచున్న జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్కు డా. కొండ దేవయ్య ఘన స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ కొండగట్టు పర్యటన నేపథ్యంలో ఆలయ పరిసరాల్లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలిస్తూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించేందుకు అధికారులతో సమన్వయం చేశారు. ఈ సందరరేగా డా. కొండ దేవయ్య మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కొండగట్టుకు రావడం భక్తులు, జనసేన శ్రేణుల్లో విశేష ఉత్సాహాన్ని నింపుతోందని తెలిపారు. ప్రజాసేవ, ధర్మ పరిరక్షణ, సామాజిక న్యాయం లక్ష్యంగా పవన్ కళ్యాణ్ చేపడుతున్న కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. కొండగట్టు వంటి ఆధ్యాత్మిక క్షేత్రానికి ఆయన రాక రాష్ట్ర ప్రజలకు శుభ సూచకమని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పర్యటనను విజయవంతం చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తున్నాయని, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, త్రాగునీరు, వైద్య సదుపాయాల ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ సందరరేగా జనసేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శంకర్ గౌడ్, జనసేన పార్టీ కార్యవర్గ సభ్యులకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మున్నూరు కాపు, బీసీ జేఏసీ తరపున పవన్ కళ్యాణ్కు ఘన ఆహ్వానం పలుకుతున్నట్లు డా. కొండ దేవయ్య ప్రకటించారు. బీసీల సాధికారత, సమాన హక్కుల సాధనలో పవన్ కళ్యాణ్ నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్నూరు కాపు సంఘ నాయకులు, బీసీ జేఏసీ ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నట్లు తెలిపారు.



## కొండగట్టులో పవన్ కళ్యాణ్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

### పర్యవేక్షించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్

కొండగట్టు: జనవరి 2(వాయిస్ టుడే) : కొండగట్టు శ్రీ అంజనేయ స్వామి దేవాలయ పరిధిలో జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రేపు ఉదయం నిర్వహించనున్న శంకుస్థాపన కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. టీటీడీ నిధుల నుండి రూ.35 కోట్ల వ్యయంతో నిర్మించనున్న గ ృహ సముదాయాల శంకుస్థాపన కార్యక్రమాన్ని పవన్ కళ్యాణ్ స్వయంగా ప్రారంభించనున్నారు. ఈ కీలక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కూకట్పల్లి నియోజకవర్గం జనసేన నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ కొండగట్టు ప్రాంతంలో విస్త ృతంగా ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్, రహదారులు, భద్రతా ఏర్పాట్లు, వేదిక నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక ద ృష్టి సారించారు. శంకుస్థాపన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు, జనసేన శ్రేణులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరయ్యే అవకాశముండటంతో, పోలీసులు మరియు ఆలయ అధికారులు సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో శుభ్రత, ట్రాఫిక్ నియంత్రణ, అత్యవసర సేవలు అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అనీల్ కుమార్, కొల్లా శంకర్తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానిక నేతలు పాల్గొని ఏర్పాట్లను సమీక్షించారు. పవన్ కళ్యాణ్ పర్యటనతో కొండగట్టు ప్రాంత అభివ ృద్ధికి మరింత ఊపొస్తుందని జనసేన నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మున్సిపల్ ఓటర్ల జాబితా విడుదల

### అభ్యంతరాల స్వీకరణకు మున్సిపల్ కమిషనర్ పిలుపు



రామకృష్ణాపూర్ జనవరి 2 (క్రైమ్ మిర్రర్ ) రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ప్రారంభమైందని మున్సిపల్ కమిషనర్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వార్డుల వారీగా రూపొందించిన ముసాయిదా ఓటర్ల జాబితాను మున్సిపల్ కార్యాలయ నోటీస్ బోర్డుతో పాటు పబ్లిక్ డొమైన్లో అందుబాటులో ఉంచినట్లు ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, తప్పులు,వార్డుల మార్పు వంటి అభ్యంతరాలు ఉంటే ఈ నెల 1వ తేదీ నుండి 5వ తేదీ వరకు కార్యాలయంలో సమర్పించవచ్చుని.అభ్యంతరాలను అధికారుల బ ృందం 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని అన్నారు.అన్ని సవరణలు పూర్తి చేసిన అనంతరం, జిల్లా కలెక్టర్ ఆమోదంతో 10వ తేదీన తుది ఓటర్ల జాబితాను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, ప్రతి ఒక్కరూ జాబితాలో తమ పేరు ఉందో లేదో సరిచూసుకోవాలని కమిషనర్ కోరారు. గతంలో 2020 ఎన్నికల సమయంలో ఓటు వేసిన వారు కూడా, ప్రస్తుతం ఏదైనా పొరపాట్ల వల్ల వార్డులు మారాయేమో గమనించాలని సూచించారు. ఏదైనా మార్పులు కోరుకునే వారు తగిన ఆధారాలతో (లోకల్ ప్రూఫ్) దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 10వ తేదీ తర్వాత జాబితాలో ఎలాంటి మార్పులకు అవకాశం ఉండదని స్పష్టం చేశారు.

## ఈవీఎం గోడౌన్ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) జనవరి 2 : శుక్రవారం నాడు ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తనిఖీ చేశారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా శుక్రవారం సందర్శించడం జరిగిందని తెలిపారు. ఈ పరిశీలనలో భాగంగా సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

వేములవాడ (వాయిస్ టుడే న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాబీ జనవరి 2: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అను బంధ ఆలయ మైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయం లో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడం తో పాటు మహాశివ రాత్రి జాతర ను పురస్కరించుకుని అవసరమైన ఏర్పాట్లు ప్రారంభమ య్యాయి. ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన వైద్య సేవలు అందించేం దుకు ఈ వైద్య శిబిరం ఎంతో ఉపయో గకరంగా నిలవనుంది. అని తెలిపారు.



# మున్సిపల్ ఎన్నికలకు సమిష్టిగా సన్నద్ధం కండి

## మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపు

మక్తల్ డిసెంబర్ 02 వాయిస్ టుడే ప్రతినిధి: త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలకు ప్రతి కార్యకర్త అన్నదం కావాలని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు శుక్రవారం వారి నివాసంలో జరిగిన మక్తల్ మున్సిపల్ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో కెసిఆర్ ప్రభుత్వం హాయంలో మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డుల్లో చేసినటువంటి అభివ ృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ఎన్నికలకు వెళ్లాలని వారు సూచించారు బిఆర్ఎస్ ప్రభుత్వము గతంలో ఎప్పుడూ లేనివిధంగా అనేక అభివ ృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు అదే విధంగా మక్తల్ మున్సిపాలిటీని తీసుకొచ్చిన చరిత్ర కూడా బిఆర్ఎస్ పార్టీదాని ఆయన తెలిపారు ఆయా వార్డుల్లో నీ ప్రజలను చైతన్యం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 మరియు6 గ్యారెంటీలవాగ్దానాలను ప్రజల ద ృష్టికి తీసుకువెళ్లాలని అన్నారు ముఖ్యంగా రైతులకు మహిళలకు యువతకు విద్యార్థులకుచేసిన మోసాలను ఓటర్ల ద ృష్టికి తీసుకు వెళ్లాల్సిన అవసరం ప్రతి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపైన ఉందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి మోసాలను ప్రజల ద ృష్టికి క్షుణ?ంగా వివరించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు అయ్యా వార్డుల్లో ఉన్నటువంటి ఓటర్ల జాబితాలను క్షుణ?ంగా పరిశీలించి దొంగ ఓట్లు ఉంటే సంబంధించిన అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లాలని ఆయన తెలియజేశారు పార్టీ ఆదేశాల అనుగుణంగానే ప్రతి కార్యకర్త నడుచుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వి నరసింహా గౌడ్ పట్టణ అధ్యక్షుడు జుట్ల చిన్న హనుమంతు మరియు ఆయా వార్డులకు సంబంధించిన ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగర వేయడమే లక్ష్యం

## సిరిసిల్ల బిజెపి పట్టణ అధ్యక్షులుబీ దుమాల శ్రీకాంత్

## ప్రజల సమస్య ను నేరుగా తెలుసుకుని పరిష్కరించాలి: బిజెపి

రాజన్న సిరిసిల్ల జిల్లా, జనవరి 2: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని సిరిసిల్ల పట్టణం లో మున్సిపల్ ఎన్నికల నేపథ్యం లో బిజెపి సిరిసిల్ల పట్టణ శాఖ ఆధ్వర్యం లో భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా పార్టీ కార్యాలయం లో సమావేశం నిర్వహించ బడింది. ఈ సమావేశంలో మున్సిపల్ ఎన్నికల లో తమ వార్డుల నుండి పోటీ చేయదల చుకున్న ఆశావాహుల నుండి దరఖాస్తు లు స్వీకరించడం జరిగింది.ఈ సందరరే గా నిర్వహించిన పట్టణ కమిటీ సమావే శం లో పార్టీ బలోపేతం ఎన్నికల వ్యూహం వార్డు స్థాయి సమన్వయంపై విస్త ృతంగా చర్చించారు.ఈ కార్యక్రమా నికి భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందరరేగా బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ,రాబోయే మున్సిపల్ ఎన్నికలు భారతీయ జనతా పార్టీ కి అత్యంత కీలకమైనవి గా నిలవ నున్నాయి. ప్రజలకు నిబద్ధత తో పనిచేసే, సేవాభావం కలిగిన, పార్టీ సిద్ధాంతాలకు అంకితమైన కార్యకర్తలకే అవకాశం కల్పించ బడుతుంది. వార్డు స్థాయిలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే నాయక త్వాన్ని బీజేపీ ముందుకు తీసుకు వస్తుంది. ఈ ఎన్నికల ద్వారా సిరిసిల్ల పట్టణంలో బీజేపీ జెండా ఎగరేయడమే మా లక్ష్యం.అలాగే,పార్టీ క్రమశిక్షణ, ఐక్యత, సమిష్టి క ృషితోనే విజయాన్ని సాధించగలమని, ప్రతి కార్యకర్త ఎన్నికలను సవాలుగా తీసుకుని పూర్తి స్థాయిలో పని చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల నాయకులు, స్థానిక నాయకులు, స్థానిక మహిళలు, కార్యకర్తలు, స్థానిక కార్యకర్త లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెవిన్యూ సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారులు చురుకుగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ బడుగుల చంద్రశేఖర్



నల్గొండ జనవరి 2(వాయిస్ టుడే): నల్గొండ జిల్లా నూతన కలెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారి ఆయన శుక్రవారం తన చాంబర్లో రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రజలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో రెవెన్యూ అధికారుల పాత్ర ముఖ్యమని, ముఖ్యంగా ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు ఖచ్చితమైన పరిష్కారం ఉండాలని, తరచు వచ్చే ఫిర్యాదులు తగ్గించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫిర్యాదులను స్వీకరించడమే కాకుండా, పిర్యాదుదారుకు రాశీదు ఇవ్వాలని,ఫిర్యాదుల రిజిస్టర్లు, అన్ని వివరాలు కచ్చితంగా నిర్వహించాలని చెప్పారు. క్షేత్రస్థాయిలో అభివ ృద్ధి, సం క్షేమ పథకాల అమలులో అవసర సమయాలలో రెవెన్యూ అధికారులు పూర్తిగా భాగస్వాములు కావాలని తెలిపారు. ప్రతినెల తప్పనిసరిగా తహసిల్దార్ ల సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ భూ భారతి ,పౌరసరఫరాలు తదితర అంశాలపై సమీక్షించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్ డి ఓ అశోక్ రెడ్డి,దేవరకొండ ఆర్ డి ఓ రమణా రెడ్డి ఉన్నారు.

# వంశీని అరెస్ట్ చేయవద్దు.. హైకోర్టు ఆదేశం



మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనను అరెస్ట్ చేయవద్దంటూ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ మాచవరం పీఎస్లో వంశీపై హత్యాయత్నం కేసు నమోదు కాగా ముందస్తు బెయిల్ కోసం ఆయన కోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన ధర్మాసనం ఈమేరకు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేసింది.

# సిరిసిల్ల మున్సిపల్ ఓటర్ల జాబితా విడుదల

## పురపాలక సంఘం కమిషనర్

రాజన్న సిరిసిల్ల జిల్లాబీ జనవరి 02: సిరిసిల్ల మున్సిపాలిటీ పరిధి లోని డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ వారీ ఓటర్ల జాబితాలు ప్రజల పరిశీలనార్థం సిరిసిల్ల మున్సిపాలిటీ కార్యాలయంలో అందుబాటులో ఉంచారు. పలువురు ప్రజలు మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి తమ తమ పేరు, చిరునామా తదితర వివరాలను స్వయం గా పరిశీలించుకున్నారు. ఓటర్ల జాబితా పైన ఏవైనా అభ్యంతరాలు/ దరఖాస్తులు ఉన్నా సంబంధిత ఆధార పత్రాలతో నిర్దిష్ట గడువులోపు సిరిసిల్ల మున్సిపాలిటీ కార్యాలయం లో సమర్పించవలసిందిగా ప్రజలకు తెలియ జేశారు. అదేవిధంగా, ప్రజలు తమ వివరాలను ఆన్‌లైన్‌లో కూడా పరిశీలిం చుకునే సౌకర్యం కల్పించారు. ఇందు కోసం ప్రజలు www.tsec.gov.in లోని Voter Portalను సందర్శించ వచ్చు నని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కు సంబంధిత వివరాలను సరి చూసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.




# చిన్నారుల భవిష్యత్తు కు అంగన్‌వాడీలే పునాదులు

## సంకేపల్లి సర్పంచ్ పర్శరాం

## సంకెపల్లి అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారులకు యూనిఫాంల పంపిణీ

## ఘనంగా అన్నప్రాసన.. గరిణీలకు పౌష్టికాహారం పంపిణీ చేసినబీ సర్పంచ్

వేములవాడ (వాయిస్ టుడే న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లాబీ జనవరి 2 : రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం లోని సంకేపల్లి అంగన్‌వాడీ కేంద్రాలు చిన్నారుల ప్రాథమిక విద్యా వికాసానికి, ఆరోగ్య సంరక్షణ కు అత్యంత ముఖ్యమైన వేదికల ని సంకెపల్లి గ్రామ సర్పంచ్ రెడ్డివేణి పర్శరాం అన్నారు. వేములవాడ మండల పరిధిలోని సంకెపల్లి గ్రామంలో గల అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు ప్రభుత్వం తరపున వచ్చిన స్కూల్ యూనిఫాం లను ఆయన ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ?ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాల్లోని పేద, మధ్యతరగతి పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు సరైన పోషకాహారం అందించడంలో అంగన్‌వాడీ వ్యవస్థ విశిష్టమైన పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సదుపాయాలను గరిణీలు, బాలింతలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అంగన్‌వాడీ కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు తమ వంతు క ృషి చేస్తామని, పిల్లల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని హామీ ఇచ్చారు.?అనంతరం కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించడంతో పాటు, గరిణీ స్త్రీలకు పౌష్టికాహారం కింద కోడిగుడ్లు, బాలామ ృతం పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రం ద్వారా లభించే సేవలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడటం తమ బాధ్యత అని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శంకర్, అంగన్‌వాడీ టీచర్ సంధ్య, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# విద్యార్థినులకు కరాటే దుస్తుల పంపిణీ చేసిన లక్ష్మి రెడ్డి

మాడ్గులపల్లి జనవరి 2(వాయిస్ టుడే ): మాడుగుల పెల్లి మండలంలోని కన్నెకల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకురాలు మారేపల్లి లక్ష్మి రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న నిరుపేద విద్యార్థినిలకు దుస్తులు పంపిణీ చేయాలని ఆలోచనతో ఈరోజు కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఈ సందరరేగా వివరించారు. ఇట్టి దుస్తులను స్థానిక ఎంపీడీవో వంశీధర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

# రేగడి దోసాడ, మక్తగూడ అసైన్డ్ భూమి రైతులకు శాశ్వత పట్టాలి ఇవ్వాలి

## పేదల భూములు లాక్కోవాలని చూస్తే సిపిఎం ఊరుకోదు

## సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



చేవెళ్ల...జనవరి 2(వాయిస్ టుడే)షాబాద్ మండల పరిధిలోని రేగడి దోసాడ, మక్తగూడ గ్రామాల అసైన్డ్ భూమి పేద రైతులకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని షాబాద్ ఎమ్మార్వోనీ కోరడం జరిగింది. ఈ సందరరేగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల దగ్గర భూములు లాక్కొని బడా పెట్టుబడిదారులకు ఇవ్వాలని దుర్మార్గంగా ఆలోచిస్తుందని, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారని, వెంటనే పరిధిలోని 102 సర్వే నంబర్లో రైతులందరికీ శాశ్వత పట్టాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వేనెంబర్ 102 లో గల భూమి పచ్చని పంట పొలాలు ఉన్నాయని, వ్యవసాయానికి యోగ్యమైనటువంటి భూములను ప్రభుత్వం లాక్కోవాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. పేద రైతులందరూ పొలాలలో బోర్లు వేసుకొని సాగు చేసుకుంటున్నారు. పశుపోషణ ద్వారా సమాజానికి పాల ఉత్పత్తులు అందిస్తున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం దుర్మార్గమైనటువంటి ఆలోచనను విరమించుకోవాలని లేనిపక్షంలో ఆందోళన పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రేగటి దోసాడ, మక్తగూడ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పెన్సిళ్ల పంపిణీ చేసిన యువ నాయకుడు నంద్యాల శ్రీనివాస్

మాడుగులపల్లి జనవరి 2(వాయిస్ టుడే): మండలంలోని భీమనపల్లి,చర్లగూడెం గ్రామాలలో గల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మద్దిరాల నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్లు,నోట్ బుక్స్ లను యువ నాయకుడు నంద్యాల శ్రీనివాస్ పంపిణీ చేశారు.ఈ సందరరేగా శ్రీనివాస్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల ద ృష్ట్యా వ ృధా ఖర్చు చేయకుండా విద్యార్థిని, విద్యార్థులకు వారికి అవసరమయ్యే సామాగ్రిని బహుకరించామని అదేవిధంగా విద్యార్థులు గురువులు బోధించే పాఠాలను విని బాగా శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలను శ్రద్ధగాఅధిరోహించాలని కోరారు.కార్యక్రమంలో నంద్యాల జానీ,రాజేష్, ప్రవీణ్,జయంత్ అభిలాష్,రాజకుమార్,పవన్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్‌లో సీట్ బెల్ట్ తప్పని సరి

## జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్.

## రోడ్డు మాసోత్సవాల వాహనాల తనిఖీ



రాజన్న సిరిసిల్ల జిల్లాబీ జనవరి 02: రాజన్న సిరిసిల్ల జిల్లా డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్స వాల సందరరేగా జిల్లా రవాణా శాఖ సిబ్బంది శుక్రవారం వేములవాడ కమాన్ వద్ద కార్లను తనిఖీ చేశారు. ఈ సందరరేగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కార్ల వాహన దారులు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం తాగి నడప వద్దని, రాంగ్ రూట్ లో వెళ్లకూ డదని, మొబైల్ మాట్లాడుతూ వాహనా లు నడపవద్దని సూచించారు. స్పీడ్ కంట్రోల్ లో ఉండాలని, వాహనం రివర్స్ లో వెళ్లేప్పుడు తప్పనిసరిగా వాహనం కింద, వెనుక గమనించాలని పేర్కొ న్నారు. సీటు బెల్టు పెట్టుకుని వాహ నాన్ని నడిపిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. సీటు బెల్ట్ ధరించ కుండా వాహ నాలను నడిపిన వారికి దాని ప్రాము ఖ్యత గురించి తెలిపారు. వాహనాలకు వాహన భద్రతా స్టిక్కర్లు అతికించారు. సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనం నడుపు తామని వాహన దారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటార్ వాహనాల సహాయక తనిఖీ అధికారి రజిని, ప ృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## బావిలో పడి వ్యక్తి మృతి

కాజీపేట, వాయిస్ టుడే: వరంగల్ కమిషనరేట్ మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న కుమ్మరి గూడెం గ్రామానికి చెందిన నార్లగిరి రమేష్ గత నెల 31వ రోజు అదృశ్యమయ్యాడని జనవరి 1వ తేదీన (గురువారం) మడికొండ పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా మడికొండ పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి కేసు విచారణ చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం కుమ్మరిగూడెం గ్రామం సమీపంలో ఉన్న వస్కుల మల్లేష్ కు చెందిన వ్యవసాయ బావి వద్ద బట్టలు ఉన్నాయని సమాచారం రావడంతో వెంటనే వెళ్లి బావి వద్ద చూడగా నార్లగిరి రమేష్ బావిలో శవమై కనిపించాడు. వెంటనే స్థానికులు మడికొండ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసుల వచ్చిన అనంతరం మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. మృతుడు చీకటిలో బహిరుమేకి వెళ్లి ప్రమాదావశాత్తు బావిలో పడి చనిపోయాడని మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శవపంచనామా చేసి పోస్టుమార్టం కోసం శవాన్ని ఎంజిఎం ఆసుపత్రికి తరలించినట్లు మడికొండ సిఐ పుల్యాల కిషన్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అందజేశారు.




## వరంగల్ టూర్‌కు బయలుదేరిన ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థులు

కరీంనగర్ రూరల్,జనవరి 02 (వాయిస్ టుడే):కొత్తపల్లి మండలం ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థులను చదువుతో పాటు వైజ్ఞానిక,పర్యావరణ విజ్ఞానం కోసం వరంగల్ విహారయాత్రకు తీసుకెళ్లడం జరిగిందని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ తెలియజేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యేలు, నగర మేయర్

**డివిజన్ల పెంపు,కాజీపేట బస్ స్టేషన్ భూ కేటాయింపుపై వినతి**

**భద్రకాళి అమ్మవారి దర్శనానికి రావాలని ఆహ్వానం**

హనుమకొండ, వాయిస్ టుడే: హైదరాబాద్ సెక్రటేరియట్‌లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి,వర్ధన్నపేట శాసన సభ్యులు కే.ఆర్ నాగరాజు,వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో పలు కీలక అంశాలపై వారు చర్చించారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలో ప్రస్తుతం ఉన్న 66 డివిజన్లను జనాభా,విస్తీర?ం ఆధారంగా పెంచాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి వివరించారు. వరంగల్ నగరం రాష్ట్రంలో రెండో అతిపెద్ద నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతోందని.. నగర విస్తరణకు అనుగుణంగా పాలనా సౌలభ్యం కోసం డివిజన్ల సంఖ్య పెంపు అవసరమని స్పష్టం చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు.

కాజీపేట బస్ స్టేషన్ నిర్మాణానికి అవసరమైన భూ కేటాయింపు ప్రక్రియను రైల్వే శాఖ ద్వారా వేగవంతం చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఇప్పటికే కాజీపేట రైల్వే స్టేషన్ ఆవరణలో రైల్వే అధికారులు సర్వే నిర్వహించారని తదుపరి చర్యలు త్వరితగతిన చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. బస్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే కాజీపేటతో పాటు పరిసర ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడతాయని ఎమ్మెల్యేలు తెలిపారు.భద్రకాళి అమ్మవారి ఆలయ అభివృద్ధి అంశం,ఆలయ అభివృద్ధి పనులతో పాటు మాడ వీధుల నిర్మాణం జరుగుతున్న విషయాన్ని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. భద్రకాళి అమ్మవారి దర్శనానికి వరంగల్‌కు రావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వరంగల్ నగర అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చినట్టు వారు తెలిపారు.



## బోడ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నల్గొండ జనవరి 2 (వాయిస్ టుడే): నలగొండ పార్లమెంట్ సభ్యులు శ్రీ కుందూరు రఘువీర్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో జిల్లా డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్యఅతిథిగా హాజరైనారు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు పండ్ల పంపిణీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ యువత రైతులకు మేధావులకు ఆదర్శంగా నిలిచిన ఎంపీ రఘువీర్ రెడ్డి భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని కొనియాడారు. రాజకీయాల్లో ప్రజలతో మమేకమై రాష్ట్ర రాజకీయాలను శాసించిన జానారెడ్డి రాజకీయ వారసుడుగా నేడు ప్రశంసలు అందుకుంటున్న రఘువీర్ రెడ్డి దేశంలో అత్యధికమైన మెజార్టీతో గెలుపొందారని అలాంటి నాయకుడి అడుగుజాడల్లో కాంగ్రెస్ నడుస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు ,కిన్నెర శీను, అంబటి సోమన్న, ఎండి ముంతాజ్ అలీ, సుధాకర్ చింతమల్ల, వెంకటయ్య జిల్లా వెంకటేశ్వర్లు, రాంబాబు నాయుడు, జిల్లాపల్లి పరమేష్, గౌతమ్, రాజేందర్రెడ్డి, లింగయ్య ,పుట్టా వెంకన్న గౌడ్ ,దయాకర్ గౌడ్, ముచ్చపోతుల శ్రీనివాస్, కాటం వెంకన్న, గాజుల శ్రీనివాస్, శ్రీనివాస్ యాదవ్, సైదులు, సంతోష్ ,శరత్, వినీత్, కౌశిక్ ,తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హసన్ పర్తిలోని ఎంజెపి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా తీర్చిదిద్దాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి రోడ్డు లో ఉన్న మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల(కాజీపేట)ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినులను సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించి బోర్డుపై రాయించారు. పాఠ్యాంశాలకు సంబంధించిన పలు ప్రశ్నలను విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయినులతో తరగతుల నిర్వహణ,చదువుల్లో విద్యార్థినుల ప్రగతి,పాఠ్యాంశాలకు సంబంధించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు వంద శాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాల బోధన సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ కిరణ్ కుమార్,ఎంజెపిఆర్సిఓ రాజ్ కుమార్,ప్రిన్సిపల్ ప్రపుల్ల,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పురపాలక ఎన్నికలలో పోటీకి దిగనున్న ఆశావహులు




రాయికల్( వాయిస్ టుడే) : రాయికల్ పట్టణంలో పురపాలక సంఘం ఎన్నికల నగరా మొదలు కావడంతో ఆశావహులు అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సిద్ధం అవుతున్నారు కొందరు ప్రజలలో హడావిడి చేస్తూ ఉంటే మరికొందరు తేరా వెనక పావులు కదుపుతున్నారు . ఇప్పటికే మూడు గ్రూప్ లు పోటీకి దిగనున్నట్లు ప్రచారం జరుగుతుంది

**తాజా మాజీలకే వారికే ప్రజా మద్దతు!**

గత ఎన్నికలలో గెలిపొంది కోట్లాది నిధులతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన తాజమాజీ కౌన్సిలర్ లకు మరల ప్రజల మద్దతు దక్కే అవకాశం ఉన్నట్లు చర్చా నడుస్తుంది

**పోటీలో వ్యాపార వేత్త ?**

తాజాగా రాయికల్ పట్టణంలో పురపాలక సంఘం ఎన్నికలలో పోటీకి ఓ వ్యాపార వేత్త సై అంటున్నారట తను ప్రత్యేకంగా వార్డు సభ్యుల ప్యానల్ ను ఇప్పటికే సిద్ధం చేసుకుని చైర్మన్ పదవి కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నట్లు జరుగుతున్న చర్చలో వ్యాపిస్తున్న పుకార్లు కు అతి కొద్దిరోజుల్లోనే తెరపడే అవకాశం ఉంది

**పోటీలో మాజీ ప్రజాప్రతినిధులు**

పురపాలక ఎన్నికల రణంలో మేముసైతం అంటూ గతంలో కొన్ని సంవత్సరాల క్రితం వివిధ పదవులు అనుభవించిన మాజీ ప్రజాప్రతినిధులు కూడ సిద్ధంగా ఉన్నారట మరో సారి పోటీ చేసి అదృష్టం పరీక్షించుకునేందుకు ముందుకు వస్తున్నారట ఈసారి రాయికల్ పురపాలక ఎన్నికల రణం రసవత్తరంగా సాగే అవకాశం ఉంది,ఇప్పటికైనా పట్టణంలో వార్డుల సంఖ్య పెంచితే మరింత మంది ఆశావహులు అవకాశం వస్తుందని కనీసం రెండు వార్డులైన పెంచాలని మెజారిటీ ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.



## రోడ్డు ప్రమాదంలో పెయింటర్స్ యూనియన్ అధ్యక్షుడి మృతి..

## కుటుంబసభ్యులను ఓదార్చిన దాస్యం

కాజీపేట, వాయిస్ టుడే చిల్పూర్ మండలం కరుణాపురం వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కాజీపేట మండలం పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు గబ్బెట ఎల్లేష్ మృతిచెందారు. మృతుడు ఎల్లేష్ కుటుంబసభ్యులు తెలిపిన వివరాలప్రకారం నూతన సంవత్సరం సందర్భంగా గురువారం రాత్రి కరుణాపురం చర్చిలో ప్రార్థనకు తన బంధువులకు చెందిన ఆటోలో వెళ్లగా ప్రార్థన ముగించుకొని తిరిగి వస్తుండగా టీ తాగడానికి నష్కల్ బస్ స్టాండ్ కు వెళ్తున్న క్రమంలో ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని భారీ వాహనం ఢీకొట్టడంతో ఎల్లేష్ అక్కడక్కడే మృతిచెందాడు. ఎల్లేష్ బంధువు అయిన రాజుకు తీవ్రగాయాలు అవ్వగా ఎంజిఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

**కుటుంబసభ్యులను ఓదార్చిన దాస్యం..**

రోడ్డు ప్రమాదంలో మరణించిన గబ్బెట ఎల్లేష్ కుటుంబసభ్యులను మాజీ కార్పొరేటర్,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు దాస్యం విజయ్ భాస్కర్ ఓదార్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. గబ్బెట ఎల్లేష్ కుటుంబాన్ని ఓదార్చిన వారిలో కార్పొరేటర్లు సంకు నర్సింగరావు,విజయ శ్రీ రజాలీ,మాజీ కార్పొరేటర్ నార్లగిరి రామలింగం,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నార్లగిరి రమేష్,సుంచు కృష?,పాలడుగుల శివకుమార్,బెదరకోట రంజిత్,దువ్వ కనకరాజు,దశరథం,రాజ్ కుమార్,మహిమూద్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరి మనోహర్,ఎం.వి రాజు,సత్యవరం మధుకర్,భరత్,బబ్లు,షాకీర్,తబ్బు,వసంత్,దువ్వ వీరేష్,మాతంగి నర్సింగ్,రాజు,పేయింటింగ్ కార్మికులు,వివిధ కార్మికసంఘాల నాయకులు,స్థానిక విలేఖరులు,తదితరులు ఉన్నారు.

## జహీరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా నూతన సంవత్సర శుభాకాంక్షలు



ఝరాసంగం జనవరి 02 (వాయిస్ టుడే): జహీరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్. జహీరాబాద్ పార్లమెంటరీ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ నివాసాలలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అస్మా. నేతలకు పుష్పగుచ్ఛాలు అందజేసి, 2026 సంవత్సరంలో అన్ని ప్రజాహిత కార్యక్రమాల్లో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వేములవాడ మున్సిపల్ ఎన్నికల సమరానికి సిద్ధం, బీజేపీ బలోపేతం దిశగా డా.చెన్నమనేని వికాస్

**ముఖ్య అతిథి గా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డ బోయిన గోపి**



రాజన్న సిరిసిల్ల జిల్లా జనవరి 02: రాజన్న సిరిసిల్లజిల్లా వేములవాడ పట్టణం లో నిర్వహించిన బీజేపీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి డా. చెన్నమనేని వికాస్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతం తో పోలిస్తే నేడు వేములవాడ లో బీజేపీ మరింత బలంగా ఎదిగిందని తెలిపారు. పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయి లో సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాల ను ప్రజల వరకు తీసు కెళ్లాలని, ప్రజల విశ్వాసం తో వేములవాడ మున్సిపాలిటీ లో మరోసారి బీజేపీ జెండా ను ఎగురవేయడమే లక్ష్యంగా కలిసికట్టు గా పనిచేద్దామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ రామకృష?, పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, కుమ్మరి శంకర్, సంటి మహేష్, స్థానిక నాయకులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.




## చలితో గుండె, మెదడు, శ్వాసకోశ సమస్యలు ఎక్కువ

**వ్యాధులపై అవగాహన కల్పించిన మెడికవర్ వైద్యులు**

సిరిసిల్ల( వాయిస్ టుడే న్యూస్) జనవరి 02: చలి కాలం లో గుండెపోటు,బ్రెయిన్ స్ట్రోక్, శ్వాసకోశ సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని కరీంనగర్ మెడికవర్ వైద్యులు తెలిపారు. ప్రెస్‌క్లబ్ లో చలి కాలం లో వచ్చే వివిధ వ్యాధుల పై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. చలి తో రక్తం చిక్కగా మారడం, రక్త నాళాలు కుంచిం చుకుపోవడం వల్ల గుండె పై, మెదడు పై ఒత్తిడి పెరిగి హార్ట్, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉంటుందని వివరించారు. చలి కాలం లో ఆల్కహాల్ సేవించడం, తక్కువగా నీళ్లు తాగడం కూడా ప్రమాదకరమని, షుగర్, బీపీ స్థాయిలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. వృద్ధులు, పిల్లలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైరిస్ పేషెంట్ల లో చిన్న ఇన్‌ఫెక్షన్స్ కూడా నంజులాగా తయారై ప్రాణాపాయ స్థితి లోకి వెల్లే ప్రమాదముందన్నారు. స్వంత వైద్యం చేయకుండా డాక్టర్‌ను సంప్రదించి మందులు వాడాలన్నారు. ఎలాంటి ఎమర్జెన్సీ వ్యాధుల కైనా మొదటి గంట గోల్డెన్ అవర్ అని ఆ సమయంలో ఆసుపత్రికి తీసుకువస్తే రిస్క్ తక్కువగా ఉండి ప్రాణాలు కాపాడేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నారు. మెడికవర్ ఆసుపత్రిలో మల్టీ ఆర్గన్ ఫెయిల్యూర్ కేసులకు చికిత్స అందించేందుకు అర్హత కలిగి 24 గంటల పాటు పనిచేసే 45 మంది వైద్యులు, క్రిటికల్ కేర్ వైద్యులతో కూడిన 5 ఐసీయూలు, ఎమర్జెన్సీ టీం కలిగిన ప్రత్యేక ఎమర్జెన్సీ విభాగం, 30 మంది కన్సల్టెంట్లు, డయాలసిస్, సిటీస్కాన్, ఎంఆర్ఐ వంటి సదుపాయాలు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాయని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆద్వర్యంలో జరిగిన ఈ విలేకరుల సమావేశంలో కార్డియాలజిస్టు డాక్టర్ అనీష్‌పబ్బ, క్రిటికల్ కేర్ నిపుణులు డాక్టర్ ఉపెందర్‌రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, ఎమర్జెన్సీ ఫిజీషియన్ డాక్టర్ సత్యనారాయణ, మార్కెటింగ్ మేనేజర్ కోట కరా?కర్, లక్ష్మిరాజం పాల్గొన్నారు.ద



## అయ్యప్ప ప్రసాదం అందజేత



బోయినపల్లి జనవరి 2 (వాయిస్ టుడే ప్రతినిధి): నూతనంగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఎన్నికైన 2వ వార్డు సభ్యులు చెట్టుకింది చంద్రశేఖర్ మరియు 7వ వార్డు సభ్యులు కట్ట జగదీష్ ఇరువురు శబరిమల అయ్యప్ప స్వామి వారి మహా ప్రసాదం తడగొండ మాజీ సర్పంచ్ చిందం రమేష్ కు అందజేశారు.అనంతరం వారి ఇరువురికి మాజీ సర్పంచ్ చిందం రమేష్ సన్మానం చేసి సగౌరవంగా అభినందించారు గ్రామ అభివృద్ధికి వార్డు సభ్యుల పాత్ర కీలకమని తెలియజేశారు.

